సంపుటం 11 సంచిక 86

Regd No 45 Estd 1925

గోలకొండపత్రిక

7-- 4--5ర హైద్రాబాదు సోమవారం

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఏ.

4 పేజీలు 7 నయాపైసలు

100831

ఉస్మానియావిశ్వవిద్యాలయముసాయిదాబిల్లు

హైద్రాబాద్, ఏప్రిల్ 6

ఉస్మానియా విశ్వవిద్యాలయ ముసాయిదాబిల్లుపై ప్రభుత్వానికి తగు సూచనలు చేయుటకై ఉస్మానియా గ్రాజుయేట్స్ అసోసియేషన్ ఒక సబ్‌కమిటీని ఏర్పాటు చేసినది

ఉస్మానియా విశ్వవిద్యాలయ వ్యవహారాలపట్ల ఆసక్తికలవారు ఏప్రిల్ 25లోగా ఉస్మానియా గ్రాజుయేట్స్ అసోసియేషన్‌కు తమ సూచనలను సలహాల పంపాలనికోరుచున్నారు

బీహార్‌లో నేర పరిస్థితి

పాట్నా, ఏప్రిల్ 6

అహ్మద్‌పూర్, పాహాబాద్, పూర్ణియా, భాగల్‌పూర్, మాంఘీర్ జిల్లాల్లో రెక్కు కేసుల సందర్భంగా మూడువందల ఏడుమంది నేరస్తులు, తప్పించుకొని పారిపోయినవారు, దొంగలు, గాయీలు పట్టుకొనబడినారు వీరినుండి అపహరించబడిన ఆస్తి, మారణాయుధాలు పట్టుకొనబడినవి ఒక్క అహ్మద్‌పూర్‌లోనే 210 మంది అరెస్టు చేయబడినారు విధ నేరాలకు

కాంగ్రెసునుండి అవాంఛనీయ శక్తుల ఏరివేతకు నిర్ణయం

మేయర్‌పై అవిశ్వాస తీర్మానంచేసే హక్కు స్థాయీసంఘానికిలేదు

అసలు ఎజండాలోనే ఈ అంశం లేదని ఇద్దరు సభ్యుల వెల్లడి: 'ఇది వ్యక్తిగత కక్షలతో కొందరు చేస్తున్న వ్యవహారం'

శ్రీ విశ్వనాథరావుపై ఆరోపణలు నిరాధారమైనవి

సికింద్రాబాద్, ఏప్రిల్ 6

సికింద్రాబాదు మేయర్‌పై విశ్వాస తీర్మానాన్ని ఆమోదించే హక్కు కార్పొరేషన్ స్థాయీసంఘానికి లేదనీ, అసలు ఎజండాలోనే ఆ విషయం లేదనీ స్థాయీసంఘ సభ్యులిరువురు నేడు స్పష్టం చేశారు కార్పొరేషన్ మరో సభ్యుడు వేరొక ప్రకటనలో స్థాయీసంఘ తీర్మానం అక్రమం, చట్ట విరుద్ధమని స్పష్టపరుస్తూ కార్పొరేషన్ ఎన్నుకొన్న మేయర్‌పై హైద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్ చట్టం క్రింద అవిశ్వాసాన్ని ప్రకటించే అవకాశంలేదన్నారు మేయర్‌పై చేయబడిన ఆరోపణలను వారు ఖండించారు.

సికింద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్ స్థాయీసంఘ సభ్యులు శ్రీ ఎన్ రామస్వామి, డి ఆగయ్యగారలు తమ ప్రకటనలో యిలా పేర్కొన్నారు

"మేయర్‌పై అవిశ్వాసాన్ని ప్రకటించాలని స్థాయీసంఘం సికింద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌కు సిఫార్సు చేసినట్లు నేడు కొన్నిపత్రికలు ప్రకటించినవి ఈ వార్త ప్రజలలో దురభిప్రాయాల్ని కలిగించకుండా స్థాయీసంఘ సభ్యులుగా మేము పరిస్థితిని విశదపరచడం అవసరమని భావిస్తున్నాం

సభ్యులకు జారీచేయబడిన ఎజండాలో మేయర్‌పై అవిశ్వాస తీర్మానం గురించిన అంశంలేదు. శ్రీ బి పి రెడ్డి అనేసభ్యుడు ఆ తీర్మానాన్ని ప్రతిపాదించేవరకూ ఆ విషయమే మాకు తెలియదు ఇట్టిసమస్యల్ని పరిశీలించే హక్కు స్థాయీ సంఘానికి లేదుగనుక ఈ సమస్యపై చర్చకు అంగీకరించరాదని వెంటనే మేము అధ్యక్షునికి నిరసన తెలిపాం అట్టి అతిముఖ్య సమస్యలాల తొందరపాటుతో కమిటీ ముందుకు తేబడటం ఆశ్చర్యకరం మా నిరసనను లెక్కచేయక అధ్యక్షుడు ఆ తీర్మానంపై చర్చకు అంగీకరించి, నియంత ధోరణిలో కమిటీ సభ్యులుగా మా స్థాయిని కించపరిచారు బహుశా మేయర్‌తో చిరకాల వ్యక్తిగత కక్షల కారణంగా స్థాయీసంఘంలోని ఒక వర్గం ముందు ఏర్పాటుతో ఈ వ్యవహారాన్ని జరిపించినట్లు స్పష్టమౌతున్నది హైద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్ చట్టం 1956లో మేయర్‌పై అవిశ్వాస తీర్మానాన్ని తేవడానికి ఎట్టి అవకాశమూ లేదు

అందువలన స్థాయీసంఘం ఆమోదించిన తీర్మానం అక్రమం, నియమ విరుద్ధం

మేయర్‌పై చేయబడిన ఆరోపణలన్నీ పూర్తిగా నిరాధారమైనవి మేయర్ ఎప్పుడూ కార్పొరేషన్‌కు ప్రయోజనకరమైన విధంగానే వ్యవహరించారు"

వేద్ ప్రకాశ్ ప్రకటన

మునిసిపల్ కార్పొరేషన్ ప్రముఖ సభ్యుడు శ్రీ వేద్ ప్రకాశ్ దుసాజ్ ఒక ప్రకటనలో యిలా వివరించారు "మేయర్‌పై అవిశ్వాసాన్ని ప్రకటించే తీర్మానాన్ని సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ స్థాయీ సంఘం ఆమోదించినట్లు నేటి పత్రికలలో వచ్చినవార్త ఆశ్చర్యాన్ని కల్గించినది కార్పొరేషన్ సభ్యుడిగా ఈ సమస్యలోని న్యాయ సంబంధమైన అంశాలు యితర అంశాలనూ వివరించి ప్రజలలో వ్యాపించగల దురభిప్రాయాల్ని ప్రాలద్రోలడము నా కర్తవ్యంగా భావిస్తున్నాను.

"కార్పొరేషన్ మేయర్ పదవికి సంబంధించిన అంశాలను చర్చించి నిర్ణయించే అధికారం అసలు స్థాయీ సంఘానికిలేదు హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌చట్టం 1956 వనురించి అసలు మేయరుపై అవిశ్వాస తీర్మానాన్ని చేయడానికే అవకాశం లేదు ఒకసారి ఎన్నుకోబడిన మేయరును పదవీకాలం పూర్తిఅయ్యేవరకు తొలగించడానికి స్థాయీసంఘానికి గాని, కార్పొరేషన్‌కుగాని, ప్రభుత్వానికిగాని అధికారంలేదు. అందువలన స్థాయీసంఘం తీర్మానం చట్టవిరుద్ధం అందువలననే స్థాయీసంఘ సభ్యులైన శ్రీ ఎన్ రామస్వామి, ఆగమయ్యగారలు వాకౌట్ జరిపారు

అదిగాక ప్రజలకు ప్రవేశం ఉండాలని స్థాయీసంఘ సమావేశ కార్యక్రమాలను పత్రికలకు విడుదల చేయడము మరీ ఆశ్చర్యకరము

మేయర్ శ్రీ అన్నం విశ్వనాథరావుతో నేను సన్నిహితంగా చాలకాలంగా పనిచేస్తున్నదానినిబట్టి ఆయన కార్పొరేషన్‌కు ప్రయోజనకరమైన విధంగా దూరదృష్టి హుందాతనంతో వ్యవహరిస్తున్నారని చెప్పగలను ఇంతవరకూపనిచేసిన మేయర్లందరికంటే యిప్పటి మేయర్ హయాంలో కార్పొరేషన్ మంచి అభివృద్ధిని సాధించినది అందువలన కొందరు కౌన్సిలర్లు ఆయనకు వ్యతిరేకముగా పనిచేస్తూ నిరాధారమైన ఆరోపణలు చేస్తుండటం విచారకరం"

మంత్రుల పర్యటన

హైద్రాబాద్, ఏప్రిల్ 6

నేదృపు నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు శ్రీ కె వి నరసింగరావు ఏప్రిల్ 6 వ తేదీ మధ్యాహ్నం 2-30 గంటలకు కారులో జైలుదేరి సోన్, మంజులపురం, దిలవర్‌పురం నర్సాపురం, మధోల్, నిజాంసాగర్, సుల్తానాబాద్, పోటకపల్లి కోలనూరు, సుల్తానాబాద్ ప్రాంతాల పర్యటనకు బయలుదేరి వెళ్ళుతారు తిరిగి వారు 9 వ తేదీ ఉ॥ 8-30 గంటలకు హైదరాబాద్ చేర్తారు

హోంశాఖామాత్యులు శ్రీ కె వి రంగారెడ్డిగారు ఏప్రిల్ 8 వ తేదీ రాత్రి 7-50 గంటలకు బెంగుళూరు ప్యాసింజెరులో గద్వాలకు బయలుదేర్తారు 9 వ తేదీ ఉ॥ 1-56 గంటలకు గద్వాల చేర్తారు 9 వ తేదీ రాత్రి గద్వాలలో రైలెక్కి 10 వ తేదీ ఉ॥ 7-14 గంటలకు కాచిగూడాచేర్తారు

ముస్లింలీగ్‌లో కాశింరజ్వీ చేరిక

కరాచీ ఏప్రిల్ 6

హైద్రాబాద్ (రక్కన్) లో రజాకార్ ఉద్యమాన్ని నడిపిన-కాశింరజ్వీ శాఖ పాకిస్తాన్ ముస్లింలీగ్‌లో సభ్యుడిగా చేరినట్లు ప్రకటించాడు

భారత దేశంలోని జైలు నుండి విడుదలయిన తరువాత గత సంవత్సరమే పాకిస్తానుకు వెళ్ళిన రజ్వీ పాకిస్తాన్ అంతా పర్యటిస్తున్నాడు రాజకీయాల ద్వారా జీవనం గడుస్తుందనే నమ్మకం కలిగినప్పుడే తాను పాక్ రాజకీయాలలో ప్రవేశించ గలనని అతడు లోగడ అన్నాడు

కయూంఖాన్ నాయకత్వములో తనకు విశ్వాసం ఉన్నందున ముస్లింలీగ్‌లో చేరుతున్నానని, అవసరమైతే లీగ్‌ను కూడ విమర్శించగలనని రజ్వీ పేర్కొన్నాడు

3000 సహకార వ్యవసాయ క్షేత్రాలు

ద్వితీయ ప్రణాళికా కాలంలో స్థాపించాలని .. జాతీయాభివృద్ధి కౌన్సిల్ సిఫారు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

జాతీయాభివృద్ధి కౌన్సిల్ స్థాయీసంఘం ఇక్కడ సమావేశమైనప్పుడు ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో దేశంలో 3వేల సహకార వ్యవసాయ ప్రయోగాలను యేర్పాటు చేయాలని సిఫార్సుచేసింది అయితే రాష్ట్రాల వారీగా టార్గెట్లను నిర్ణయించలేదు.

ఈఅంశాన్ని శ్రీ హేమరాజ్ అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా వ్యవసాయ మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ నిన్న లోకసభలో యిచ్చిన సమాధానంలో తెలియజేశారు

1958-59లో 530 సహకార సేద్య క్షేత్రాల్ని నెలకొల్పాలని రాష్ట్రసహకార సంఘాల చర్చలలో నిర్ణయించబడినట్లు ఆయనన్నారు

నగరానికి శ్రీ ఎం. కె. వెల్లోడి రాక

హైద్రాబాద్, ఏప్రిల్ 6

కేంద్ర మంత్రిమండలిశాఖ కార్యదర్శి ప్లానింగ్ కమిషన్ కార్యదర్శి అయిన ఎం కె వెల్లోడి హైద్రాబాద్‌కు వచ్చారు వీరు ఇక్కడ రెండు రోజులుంటారు

శ్రీ వెల్లోడి రాష్ట్ర అభివృద్ధి మరియు ప్లానింగ్ శాఖ కార్యదర్శి సి నరసింహంతో రాష్ట్ర అభివృద్ధి స్కీములు మరియు అవసరాలగూర్చిచర్చించారు వీరు రేపు ముఖ్యమంత్రిని రాష్ట్ర ప్రభుత్వ అధికారులను కలువగలరు

పశ్చిమగోదావరిజిల్లా పర్యటనకు గవర్నర్

హైద్రాబాద్, ఏప్రిల్ 6

గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ శ్రీమతి లలితా సచార్ మిలటరీ కార్యదర్శి ఎ డి సి, లతో సహా నేడు పశ్చిమ గోదావరి జిల్లా పర్యటనకు బయలుదేరారు

అంతకుముందాయనను ముఖ్యమంత్రి శ్రీ కృష్ణిసిలం సంజీవరెడ్డి కలుసుకొన్నారు

విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ డి ఎస్ రెడ్డి యీ పందరుంలో మాట్లాడుతూ విశ్వవిద్యాలయ పనివారలు- అధికారులమధ్య సామరస్యపూర్వకమైన సంబంధాల పరిపోషించడమే తమ అభిమతమని, పనివారల పరిస్థితుల అభివృద్ధిపరచుటకు నిరంతరం తోడ్పడగలమని అన్నారు. రాష్ట్రప్రభుత్వంనుండి పొందుతున్న గ్రాంటుగాక, వీరి వేతనములహెచ్చింపుకై తాము కేంద్రప్రభుత్వానికిగూడా వ్రాశామని తెలిపారు,

మజ్దూర్ సంఘ అధ్యక్షులు బి ఎస్ మహాదేవసింగ్ వైస్‌ఛాన్సలర్ కార్మికుల యిబ్బందులను, సమస్యలను గ్రహింపగలిగినందుకు తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ,అధికారుల యీ వైఖరి కార్మిక సంక్షేమానికి దారితీయగలదన్నారు

బలవంతరాయ్‌కమిటీ నివేదిక అమలు

ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాలే అమలు జరపడానికి అంగీకరించాయని శ్రీ డే

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

ప్రజాస్వామ్య పద్ధతులపై అధికారాన్ని వికేంద్రీకరించడంపై బలవంతరాయ్ మెహతా కమిటీ చేసిన సిఫార్సుల్ని అమలుజరపడానికి ఆంధ్రప్రదేశ్, మద్రాసు ప్రభుత్వాలే అంగీకరించినవని కమ్యూనిటీ అభివృద్ధి శాఖామంత్రి శ్రీ ఎస్ కె డే నిన్న లోకసభలో వెల్లడించారు

ఆయన తన శాఖ డిమాండ్లపై జరిగిన చర్చకు జవాబిస్తూ ఆ అంశాన్ని వెల్లడించారు సభ కోత తీర్మానాలన్నిటినీ త్రోసివేసి డిమాండ్లను ఆమోదించినది

అధికారాన్ని వికేంద్రీకరించడంలో రాష్ట్రాలకు కొన్ని యిబ్బందులు ఎదురైనవని శ్రీ డే అన్నారు అది పార్లమెంటు లేక జాతీయ అభివృద్ధి కౌన్సిల్ శాఖిదుపై జరిగేపనికాదు ప్రజలే ముందుకు రావాలి.

జిల్లా, రాష్ట్రస్థాయిలలో కమ్యూనిటీ అభివృద్ధి కార్యకర్తలకు శిక్షణ యిచ్చే కేంద్రశిక్షణా సంస్థ రెండు మాసాలలో ఏర్పాటు చేయబడుతుందని ఆయనన్నారు.

అపూర్వమైన వనభోజనం

ఉస్మానియా విశ్వవిద్యాలయ పనివారలు అధ్యాపకులచే

హైద్రాబాద్, ఏప్రిల్ 6

ఉస్మానియా విశ్వవిద్యాలయ వాల్గవ తరగతి ఉద్యోగులు దాదాపు 6 వందల మంది విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు, అధ్యాపక బృందము నేటి మధ్యాహ్నం సామూహిక వనభోజనాన్ని జరుపుకొన్నారు ఈ సమ్మేళనం వినూతనమైనది పనివారలు దీనిని ఏర్పాటు చేశారు యూనివర్సిటీకి సమీపంలో గల అడిక్‌మెట్ అడవిలో యీ విందు జరిగినది దీనికి కార్మిక నాయకులు, పత్రికా విలేఖరులుగూడా ఆహ్వానింపబడినారు యూనివర్సిటీ పనివారలకు కరువుభత్యంలో ఇటీవల రు 6 హెచ్చింపబడినది ఇది 46 రోజుల సుదీర్ఘ సమ్మె ఫలితము,

సంస్థనుబలహీనపరచి, అపఖ్యాతితెచ్చే వారికికాంగ్రెసు హైకమాండ్ హెచ్చరిక

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీల నాయకులకు వ్యతిరేకంగా సంతకాల ఉద్యమాలు కూడవని ఆదేశం

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 6

కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకులకు వ్యతిరేకంగా సాగుతున్న సంతకాల ఉద్యమాన్ని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నేడు తీవ్రంగా నిరసించినది.

ఎట్టి పరిస్థితులలోను ఇట్టి ఉద్యమాలు అనుమతింపబడవని వర్కింగ్ కమిటీ తన నిశ్చితాభిప్రాయాన్ని సువ్యక్తం చేసినది

కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ ఈవిషయమై చేసిన తీర్మానంలో రాష్ట్రాలలోని కాంగ్రెసు మంత్రివర్గాలపై అవిశ్వాసాన్ని ప్రకటించేందుకు సంబంధించిన ఏ సంతకాల ఉద్యమం లేక పత్రాలతో కాంగ్రెసు ఎం ఎల్ ఏలు సంబంధం పెట్టుకోరాదు ఈ నియమాన్ని ఉల్లంఘించడం క్రమశిక్షణ చర్యగానే భావించబడగలదు

రాష్ట్ర శాసనసభలలోని కాంగ్రెసు పార్టీలకు ఎప్పటికప్పుడు ఆదేశాలిస్తున్నప్పటికి తమనాయకుడు లేక మంత్రి వర్గమునకు వ్యతిరేకంగా సంతకాల ఉద్యమాన్ని ప్రారంభించుతుండటం విచారకరమని కమిటీ తనవిచారాన్ని అభివ్యక్తం చేసినది కాంగ్రెసు వర్కింగ్ కమిటీ మైసూర్‌లోని నిజలింగప్ప మంత్రివర్గం, పంజాబ్‌లోని కైరన్ మంత్రివర్గమునకు వ్యతిరేకముగా అక్కడి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలలోని భిన్న వర్గములవారు సంతకాల ఉద్యమాన్ని ప్రారంభించగా కూడదని తాకీదిచ్చినది అయినా మైసూర్‌లో ఈ భిన్నవాదులు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు కాంగ్రెస్ సంస్థకు అపకీర్తి తెచ్చి దానిని బలహీనపరచే ఎట్టి ఉద్యమాల కాంగ్రెసు హైకమాండ్ సహించబోదని హెచ్చరించడమవుతున్నది

కాంగ్రెసు హైకమాండ్ ఈ తీర్మానంలో రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలలో న్యాయము, సబలైన విమర్శ లేకుండా చేయాలని తలచడం లేదు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలు తరుచుగా సమావేశమై ప్రధాన సమస్యల చర్చించాలి సభ్యులు స్వేచ్ఛగా తమ అభిప్రాయాల వ్యక్తీకరించాలి సభ్యులు ఎప్పుడైనా, ఏమైనా ప్రధాన విషయాల చర్చింపదలుస్తే పార్టీ నాయకుడు సమావేశమును ఏర్పరచవలెను ఇట్టి సమావేశాల ద్వారా సభ్యులు సంతృప్తిని బడయకపోతే, ఆ అంశాన్ని కేంద్ర పార్లమెంటరీబోర్డుముందుకు తేవచ్చును

నేడు మూడు గంటలపాటు సమావేశమైన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ, కాంగ్రెస్ పార్టీలో పెరుగుచున్న క్రమశిక్షణ వ్యతిరేకతను, విభేదాలను నిర్మూలించుటకు తీసుకొనవలసిన చర్యల గూర్చి చర్చించినది ఆ చర్యల ఫలితమే పై తీర్మానము పార్టీ సంఘటితత్వాన్ని, ఐక్యతను విచ్ఛిన్నం చేసే అవాంఛనీయమైన శక్తుల ఏరివేసి, సంస్థలో క్రమశిక్షణను ఖచ్చితంగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ - అమలుపరచదలుస్తున్నది కాంగ్రెస్ హైకమాండ్ యిచ్చిన వార్నింగ్‌దృష్ట్యాపంజాబ్, మైసూరులలోని కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ లందలి క్లిష్టతలు సమన్వయం కాగల వనేభావించబడుతున్నది ఈహెచ్చరిక పైనగూడా క్రమశిక్షణారహితముగా వ్యవహరించి సంతకాల ఉద్యమాన్ని సాగించేవారిపై కఠినమైన చర్య తీసుకొనబడగలదు

వర్కింగ్ కమిటీ రెండురోజుల సమావేశం పూర్తి అయ్యేలోగా ప్రధాని నెహ్రూ అంతర్జాతీయ పరిస్థితుల దీని ముందు సమీక్షించారు

బొంబాయి ముఖ్యమంత్రి వై బి చ్యవన్ ముఖ్యమంత్రిస్థానే ఎ ఐ సి సి కోశాధికారిగా నియమించబడినాడు

సైకిల్ టైర్లు, ట్యూబుల ఉత్పత్తి

కొత్తఢిల్లీ ఏప్రిల్ 6

1957లో భారత దేశంలో సైకిల్ టైర్ల ఉత్పత్తి 7 15 మిలియన్‌లు, 1951లో సైకిల్ టైర్ల ఉత్పత్తి 8 94మిలియన్‌లు ఉండెను

ఇదే కాలంలో సైకిల్ ట్యూబులు మనదేశంలో 7మిలియన్‌లు ఉత్పత్తి అయినవి 1951లో వీనిఉత్పత్తి 4 9 మిలియన్‌లు

రెండవ ప్రణాళికాంతం వరకు మనదేశంలో ఏడాదికి 20 మిలియన్‌ల సైకిల్ టైర్లు, ట్యూబులు ఉత్పత్తి చేయబడవలసి ఉన్నాయి

ఇప్పుడు మనకు ఏటా 9మిలియన్‌లసైకిల్ టైర్లు ట్యూబులు అవసరమవుతున్నాయి ఈఅవసరం రెండవ ప్రణాళికాంతం వరకు 16 మిలియన్‌లవరకు పెరుగుతుంది

స్వేచ్ఛా విక్రయం నిమిత్తం పంచదార విడుదల

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

1957-58వ మహాసూలులో ఉత్పత్తి అయిన పంచదారలో ఒకలక్ష 66వేల టన్నుల భాగాన్ని స్వేచ్ఛావిక్రయం నిమిత్తం భారతప్రభుత్వం 1958మార్చి 31వ తేదీన విడుదల చేసిందని కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ ఒక అధికారప్రకటన చేసింది

మైసూర్‌కాంగ్రెసులెజిస్లేచర్ వ్యవహారాలు

విచారణకు కేంద్ర పార్లమెంటరీ బోర్డు నిర్ణయం

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 6

మైసూర్‌లోని మంత్రివర్గ క్లిష్టతలు ప్రస్తుతానికి నివారింపబడినవి. ఇక్కడి కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ వ్యవహారాల కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు క్షుణ్ణంగా విచారించగలదు.

నేటిసాయంత్రం కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు సమావేశమైనప్పుడు మైసూర్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ వ్యవహారాలు ఒక గంట సేపు చర్చించినది ఈ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితునిగా శ్రీ నిజలింగప్ప హాజరయినారు సమావేశం తర్వాత బోర్డు ప్రతినిధిఒకరు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ మైసూర్ మంత్రిమండలి క్లిష్టతల కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు పరిష్కరించడానికి పూనుకొన్నదని అనతికాలంలో యీ వ్యవహారంపై తుదినిర్ణయం ఇవ్వబడగలదని తెలిపారు నేటి కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు సమావేశానికి ముందుగా కాంగ్రెస్ అధ్యక్షులు ఢేబర్ విడివిడిగా ఎస్ నిజలింగప్పను, మైసూర్ పి సి సి అధ్యక్షులు చెన్నయ్యను కలుసుకొన్నారు అంతకు ముందు ఢేబర్‌ను మైసూర్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ వ్యతిరేక ముఠా ప్రతినిధులు కలుగురు కలిశారు తమ అభిప్రాయాల తెలిపారు నేడు వీరు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీమన్ నారాయణ అగర్‌వాల్‌కు మైసూర్ మంత్రివర్గంగూర్చి తమ ఇబ్బందులను వ్రాతమూలకంగా తెలిపారు ముఖ్యమంత్రిపై అవిశ్వాస ప్రకటనకు సంతకాల ఉద్యమం ఎందుకు ప్రారంభింపవలసి వచ్చినది వివరించారు

కాశ్మీరుపై అనుచితమైన తీర్పును అంగీకరించం

బొంబాయి, ఏప్రిల్ 6

కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ యిక్కడ ప్రసంగిస్తూ భద్రతామండలికి కాశ్మీర్ సమస్యను పరిష్కరించే హక్కులేదని, ఏదైనా తప్పుడు లేక అన్యాయమైన తీర్పును దీనిపై యిచ్చే పక్షంలో మనకు అది అంగీకారయోగ్యంకాదని ఉద్ఘాటించారు

నేటి సాయంత్రం శివాజీ పార్కులో బ్రహ్మాండమైన బహిరంగ సభలో వీరు ప్రసంగించారు "గత 10సంవత్సరాలనుండి సమితిముందు కాశ్మీర్ సమస్య ఉన్నది భద్రతామండలి దీనిని పరిష్కరించుటకు మారుగా మరింత క్లిష్టం చేసినది కాశ్మీర్‌పై దురాక్రమణ జరిపిన పాకిస్తాన్‌తో మనకు రాజీని కుదుర్చుటకు ప్రయత్నము చేసినది ఈ సమస్యయీ దిగువ పేర్కొన్న మూడు నియమములకు అనుగుణంగా పరిష్కరింపబడవలెను" అని అన్నారు బక్షీ

(1) పాకిస్తాన్ తాను ఆక్రమించిన కాశ్మీర్ భూభాగంనుండి వైదొలగాలి (2) ఆ ప్రాంతంపై జమ్మూ-కాశ్మీర్ ప్రభుత్వ అధికారం విస్తరింపబడాలి (3) కాశ్మీరు పై పాకిస్తాన్ దాడి జరుపుటవల్ల కలిగిన నష్టానికి పూర్తి పరిహారం చెల్లింపబడాలి

కాశ్మీర్ సమస్యను యిక కాలవిలంబన లేకుండా పరిష్కరింపవలసిన సమయం ఆసన్నమైనది పై షరతుల పూర్తి చేయించడానికి ఒక్క కాలనిర్ణయం చేసి అది పూర్తి చేయబడనిచో, ఆ తర్వాత మన ఇష్టమైన చర్యల తీసుకొనగలము అని హెచ్చరించారు బక్షీ

తమ పిలుపు అందుకొన కుంటే మళ్ళీ అణు ప్రయోగాలు

ఐసెన్‌హోవర్, మాక్మిలన్‌లకు పంపిన తొలి సందేశంలో కృశ్చేవ్ హెచ్చరిక

మాస్కో, ఏప్రిల్ 6

సోవియట్ ప్రధాని నికితా కృశ్చేవ్ నేడు అమెరికా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు, బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్‌కు సందేశాలను పంపుతూ అణు ఆయుధాలుగల దేశాలు రష్యా పిలుపును అందుకొని అణుప్రయోగాల్ని నిలిపివేయకుంటే దేశరక్షణ దృష్ట్యా మళ్ళీ అణుప్రయోగాల్ని ప్రారంభించాలా అనే విషయాన్ని ఆలోచించవలసి ఉంటుందని హెచ్చరించారు

ఈ సందేశంగల లేఖలు వాషింగ్‌టన్, లండన్‌లలో రష్యా రాయబారులచే ఆయా ప్రభుత్వాధినేతలకు అందజేయబడినవి వాషింగ్‌టన్‌లోని రష్యా రాయబారి మెన్షికోవ్ తొలుత దానిని డల్లెస్‌కిచ్చారు

ప్రధానిఅయిన తరువాత కృశ్చేవ్ పంపిన తొలి లేఖ యిది ఈ లేఖ అనువాదం ప్రస్తుతం గెట్టిస్‌బర్గులో నున్న ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు అందీయబడింది

ఈ లేఖలో అణుప్రయోగాలు మున్నగు అంశాలున్నవని ఆ లేఖ అందిన తరువాత లండన్‌లోని ఒక ప్రభుత్వ ప్రతినిధి అన్నారు

పాతపాటేనట

గెట్టిస్‌బర్గు,ఏప్రిల్ 6 వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ జేమ్స్‌హాగర్టీ, కృశ్చేవ్ లేఖపై వ్యాఖ్యానిస్తూ అందులో కొత్త విషయమేదీలేదనీ, గత సోమవారంనాడు రష్యా విదేశాంగమంత్రి గ్రోమికో చేసిన ప్రకటనాంశాలే అందున్నవనీ అన్నారు

మౌళిచంద్ర శర్మ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

మౌలానా ఆజాద్ మృతివల్ల ఏర్పడిన ఖాళీకి గుర్‌గామ్ నగర పార్లమెంటరీ నియోజకవర్గంనుండి జరుగు ఉపఎన్నికలో కాంగ్రెస్ టికెటుపై మౌళిచంద్రశర్మ పోటీ చేయుటకు నిర్ణయింపబడినాడు

శ్రీ మౌళిచంద్రశర్మ పూర్వము జనసంఘ అధ్యక్షులు కాంగ్రెస్‌లో చేరి ఒక సంవత్సరమైనది.

మహిళల ముందంజ

హైపూర్, ఏప్రిల్ 6

భారన్‌పూర్ జిల్లా దేవ్‌ఖేరి గ్రామపు 50మంది మహిళలు పర్దాపద్ధతానికిస్వస్తి చెప్పటమే కాక హరిజనుల తీసుకొని ఊరేగింపు రూపంగా గ్రామమందిరానికి వెళ్ళి దానిలో వారికి ప్రవేశమిప్పించారు

బొంబాయిలో అగ్నిప్రమాదం

బొంబాయి, ఏప్రిల్ 6

నేటి సాయంత్రం బొంబాయిలో అతిజనసమ్మర్దంగల ప్రాంతం థోనిలో అయిదు బిల్డింగులకు అగ్నిప్రమాదం సంభవించినది ఇది యెక్కువ రద్దీగల ప్రాంతం కావున, యీప్రమాదంలో కొన్ని ప్రాణ నష్టాలుగూడా జరిగి ఉండవచ్చునని భావింపబడుచున్నది పోలీసులు యీ ప్రాంతంలో సామాన్యులు దొంగిలింపబడకుండా తగు కట్టుదిట్టాలు చేశారు డజను అగ్నిని ఆర్పు ఇంజన్లు మంటల్ని చల్లార్చడములో నిమగ్నమైఉన్నాయి, ఇంకా పరిస్థితి అదుపులోనికి రాలేదు



బ్రాంచీలు -

[1] పథర్‌ఘట్టి, [2] ఆబిడ్‌సర్కిల్ దగ్గర.
[3] డబీర్‌పుర. [4] వరంగల్.
[5] విజయవాడ.

యిష్టెహారు హాజరి ప్రతివాదులు న్యాయస్థానం
తాలూకా కొల్లాపురం జిలా మహబూబ్‌నగర్ నుండి
కేసు నెంబరు 18-2-1959.
శ్రీ సయ్యద్ హామీద్ హసన్ సాహెబు
B S C Y Y B న్యాయాధిపతి తాలూకా కొల్లాపురం
కొండూరు నాగప్పశెట్టి డిక్రీదారు
(ఎదిరి)
ఆశీరు నారాయణ వగైరాలు ప్రతివాదులు
వ్యాజ్యము,
రూపాయిలు యిప్పించే విషయంలో
1 ఆశీరు చంద్రయ్య వ॥ నారాయణ కులం వైశ్య వృత్తి వ్యాపారం నివాసం పెంట్లవెళ్ళి
2 ఆశీరు విశ్వనాధం వ॥ నారాయణ కులం వైశ్య వృత్తి వ్యాపారం నివాసం పెంట్లవెళ్ళి తాలూకా కొల్లాపురం

పై విషయంలో బచ్చురశింహ్మ వేలంలో యిల్లుకొన్నాడు యీ కోర్టులో ఆశీరునారాయణ వగైరాల యిల్లు సరిఅయిన పద్ధతిప్రకారం వేలం కాలేదని దరఖాస్తు ప్రవేశపెట్టుకున్నాడు గనుక మీ పేరట ఎన్ని సార్లు సమను జారిచేసినను కోరటులో హాజరుకాలేదు యిప్పుడు మీకు తెలియచేయడం ఏమనగా తే॥ 12-4-1958 నాడు మీరు స్వయంగా లేక వకీలు ద్వార కాని హాజరుఅయి పైరవిచేసుకునేది హాజరుకానిపక్షమున రూల్సు ప్రకారం కార్యాయి ఆచరణలోకి రాగలదు

నేడు తేది 28-3-1958 నాచేవ్రాలు వకోరటుముద్దెరతో జారి చేయబడినది

శిరస్తేదారు

టెండరు నోటీసు

సి. టి. కొయ్యస్లీపరుల సప్లయి

మూడు వేల (3,000) సి టి కొయ్యస్లీపరుల సప్లయిచేయుటకుగాను సీల్డు టెండర్లుకోరబడుచున్నవి స్పెసిఫికేషన్ వివరములు టెండర్ల నిబంధనలు మున్నగునవి రు. 1/- మణియార్డరు, లేక పోస్టల్ ఆర్డరు లేక నగదురూపమున చెల్లించిన దిగువవారికార్యాలయము నుండి పొందవచ్చును. మా యొక్క నిబంధనలు, షరతుల ప్రకారము రు 500/- డిపాజిట్ పైకముతో టెండర్లు 26-4-1958 లోపు అందునట్లు పంపవలెను.

పర్చేజ్ ఆఫీసర్

అబిడ్‌రోడ్, నిజాంసుగర్ ఫ్యాక్టరి లిమిటెడ్
హైద్రాబాద్-(ద)



12B దాదాసాహెబ్ పాల్ రోడ్, దాదర్ బొంబాయి-14

గోలకొండ పత్రిక

చందారేట్లు

సంవత్సరమునకు	రు 27 లు
అర్ధ సంవత్సరమునకు	రు 14/-
మూడు నెలలకు	రు 7/-
ఒక పత్రిక వెల	7 నయా పైసలు

మూడు నెలలకు తక్కువ కాలమునకు చందా తీసికొనబడదు

మేనేజరు
గోలకొండ పత్రిక.

సినిమాలలో "మేకప్"

(ఆర్. సుఖనోవ్స్కయా)

...బ్రిటిష్ నిరిసిన ఒక వృద్ధుడు "మాస్ ఫిలిమ్స్" సినిమా స్టుడియో గ్రంథాలయంలో ఒక పుస్తకాల గుట్టముందు కూర్చొనిఉన్నాడు తన ముందున్న లలితకళలు, సాహిత్యం, నాటక రంగాలచరిత్ర గ్రంథాల పుటలను తాపీగా తిరగవేస్తూ దీక్షగా చదువుతున్నాడు. తర్వాత పుస్తకాలను ప్రక్కకునెట్టి, సినిమా సినోరియోనొకదానిని శ్రద్ధగా పరిశీలిస్తున్నాడు.....

సోవియట్ సినిమా రంగములో ఆహార్యం (మేకప్) విషయంలో ఇతనిది పెట్టిందిపేరు స్టాలిన్ బహుమతిని పొందిన ఆంటన్ ఆండ్జన్ ఇతడే అతని వృత్తికి పరిపూర్ణమైన కౌశలమేగాక, కళలయొక్క సమగ్రమైన పరిజ్ఞానం కూడా అవసరం. సాహిత్యం, నాటక రంగం, లలితకళలయొక్క సంయోగమే సినిమాకళ అన్నవిషయం అందరికీ తెలిసిందే.

ఒక చిత్రంలోని పాత్రల రూపురేఖలు యెలాగుండాలో నిర్ణయించే బాధ్యత మేకప్ చేసేమనిషిదే చిత్రం యొక్క దర్శకునితో కలసి అతడు ఆ విషయాన్ని నిర్ణయిస్తాడు. సినిమా స్క్రిప్టును జాగ్రత్తగా పరిశీలించి ఆ నిర్ణయాన్ని అతడు చేస్తాడు

నటులను "రూపొందించటం"

ఒక నటుడు మేకప్ రూమ్‌లోనికి వచ్చినప్పుడు ఆండ్జన్ ఆనటునియొక్క ముఖకవళికలు, అతని లక్షణాలను గురించిగాక, అన్యరూపాన్ని దాల్చగల శక్తి అతనిలో యెంతవరకుఉన్నదన్న విషయాన్నిగురించి యొక్కవగా పరిశీలించవలసి ఉంటుంది అటువంటప్పుడు మేకప్ మ్యాన్ పని, చిత్రాన్ని గీయబోయేముందు తన "మోడల్"ను పరిశీలించే పనిని పోలి ఉంటుంది. ఇక మేకప్ చేస్తున్నప్పుడు అతని పని శిల్పాన్ని మలచే శిల్పి పనిని పోలిఉంటుంది. అతడు చిత్రంలోని పాత్రలను 'మలచుతాడు' మొదట్లో పాత్రకు అవసరమైన రూపాన్ని కల్పించడానికి రేఖలను దిగ్మాత్రంగా దిద్దుతాడు తర్వాత స్పష్టమైన కవళికలను రూపొందిస్తాడు ఇలా "రూపొందిన"మీదట నటుడు రంగంమీదికి వస్తాడు. అండ్జన్ అప్పటికీ నటుని ప్రతికదలికనూ పరిశీలిస్తూనే ఉంటాడు. ఒక్కొక్క తడవ రంగస్థలంమీది దీపాల వెలుగులో నటుని చూచినప్పుడు అతని మేకప్‌లో కొన్ని మార్పులు చేయవలసిఉన్నట్లు తెలియ వస్తుంది అప్పుడు అండ్జన్ ఆ నటుని తిరిగి మేకప్ రూమ్‌లోకి తీసుకొనిపోతాడు

ఏయే దృశ్యాలలో దీపాలకేజస్సు యెంతగా ఉంటుంది, యెంతెంత దూరంనుండి "షాట్లు" తీయబడుతాయి. ఆదృశ్యాలు యేవిధంగా తీయబడుతాయి అన్న సమాచారం మేకప్ చేసే వ్యక్తికి తెలిసిఉండాలి ఈ సమాచారం తెలిసిన మీదటనే అతడు నటునికి మేకప్ చేయడం ప్రారంభిస్తాడు.

మేకప్ - ఒక క్లిష్టమైన కళ

చలన చిత్రాలలో మేకప్ పని చాలా క్లిష్టమైన కళ అని అండ్జన్ పనివల్ల తెలియవస్తుంది. ఈ కళ సినిమాకళకంటె తర్వాతగా ప్రారంభమయింది. అందువల్ల ఈకళ ఇంకా పెంపొందవలసి ఉన్నది. సినిమా మేకప్ కళ నాటక రంగంయొక్క మేకప్ కళనుండే ఉద్భవించింది కాని దానిలోని సంప్రదాయాలు కొన్ని సినిమా మేకప్‌కళకు చెల్లవు

నటుని ముఖంలోని లోపాలనూ, మేకప్‌లోని లోపాలను కెమెరా సులభంగా పట్టియగలదు గాబట్టి సినిమా మేకప్ పని చాలా కష్టంతో కూడితుంటుంది. ఈశతాబ్దం మూడవ దశకంలో సోవియట్ సినిమారంగం అనవసరమైన "కళాత్మక"పు మేకప్‌ను త్రోసిపుచ్చుతూ సహజమైన మేకప్‌ను ప్రోత్సహించసాగింది క్లోజప్‌లో దృశ్యం తీయబడుతున్నప్పుడు మేకప్‌లోఉన్న లోపాలు ఇట్టే తెలిసిపోతాయి గాబట్టి దానిని సాధ్యమైనంత సహజంగా ఉండేట్లు చూడడం అవసరం

నటుడు తన పాత్రను అర్థంచేసుకొని దానిలో లీనమై పోవడానికి కూడా మేకప్ అత్యంతంగా తోడ్పడుతూ ఉంటుంది మేకప్ సహాయముతో పూర్తి స్వరూపాన్ని మార్చివేసుకొనడము సాధ్యమవుతుంది. అప్పుడు ఆ పాత్రలో లీనమైపోయి, అతినహజంగా నటించడానికి వీలు కలుగుతుంది

మేకప్ చేసేవ్యక్తి సినిమాలోని పాత్రలకు "సృష్టికర్త" అవుతాడు నటుడు తన పాత్రను అర్థంచేసుకొని దానిలో లీనమైపోయి నటించడానికి తోడ్పడుతాడు.

వివిధ రకాల "మేకప్"

సినిమా మేకప్‌లో ద్రవరూపంలో ఉండే రంగులు మాత్రమే ఉపయోగింపబడుతాయి. ఈ మేకప్‌లో వివిధమైన రకాలుఉన్నాయి. నటుని ముఖంలో యేదైనా లోపం ఉన్నప్పుడు దాని స్వరూపాన్ని మార్చకుండానే ఆలోపాన్ని తొలగించడానికి దిద్దుబాటు మేకప్ పద్ధతి అవలంభింపబడుతుంది. వయస్సులో భేదాన్ని చూపించవలసి వచ్చినప్పుడు మరొక రకమైన మేకప్‌పద్ధతి ఉపయోగింపబడుతుంది వ్యాధిగ్రస్థులైనవారిముఖాలు, స్థూలకాయుల ముఖాలుమాన్యపుపాత్రల ముఖాలు రూపొందించడానికి వేరువేరు మేకప్‌పద్ధతులు ఉంటాయి. ఒక్కొక్కప్పుడు ఈ వివిధ పద్ధతులు సమ్మిళితంగా అవలంబింపబడుతుంటాయి.

ఈవిధముగా చలన చిత్రంలోని పాత్రలు నటులు, దర్శకులు, స్క్రిప్టు రచయితలు ఛాయాచిత్రగ్రాహకుల చేతనేగాక మేకప్‌మ్యాన్‌ల సహాయంతోనూడా సమష్టిగా సృష్టింపబడుతుంటాయి

రష్యాదేశపు ప్రప్రథమ
చలనచిత్ర నటీమణి

'నాటకరంగమే నాయావజ్జీవితం' అంటుందివెరావ సిన్నన్నయాఆమెతన 52 సంవత్సరాల నాటక జీవితంలో 200 పాత్రలకుపైగా నిర్వహించింది అంతేకాదు సినిమా తెరమీదకెక్కిన ప్రప్రథమ రష్యన్ నటీమణికూడా ఆమె. 1910 లో "ఆమె కట్నం లేని పెళ్ళికూతురు" అనే పౌరాణిక చిత్రంలో జాయికా పాత్ర ధరించింది 70 వ జన్మదినోత్సవం జరుపుకుంటూ కూడా ఆవిడ ఇప్పటికీ చలనచిత్ర రంగంలోనేవుంది. డోస్టవిస్కీ నవల ఆధారంగా తీయబడుతున్న "వివేకహీనుడు"అన్న చిత్రములో యిప్పుడునటిస్తూంది త్వరలో "ఏటవాలు కొండగట్టు" అనే చిత్రములో నటించబోతూంది వాళ్ళది నాటకాలలో విఖ్యాతినార్జించుకున్న కుటుంబం ఆ కుటుంబపు నటీనటులనాలుగోతరానికి చెందినదీవిడ ఇప్పుడు ఆవిడకుమార్తె, ఇద్దరు మనుమలు రంగస్థలానికెక్కారు ఇప్పుడు ఆమె, తానన్నట్టు రంగస్థలంమీద తన చిట్టచివరి పాత్ర-"రాతిగూడు" అనే ఫిన్నిష్ నాటకంలో- అభినయించబడున్నది. అయితే ఆమె యీ రంగంనుంచి విరమించుకోబోతున్నదా? "ఎంత మాత్రంలేద'ని ఆమె సమాధానం. కొన్ని సంవత్సరాలక్రితం తానుచదువుకున్న స్కిబ్‌కిన్ నాటక పాఠశాలలో ఆమె యిప్పుడు అధ్యాపకురాలుగా కూడా పనిచేస్తూంది ఆమె కొక్క కోరిక వుంది "నా మునిమనుమలను రంగస్థలంమీద చూడాలనివుంది" అంటూ వుంటూందామె నవ్వుతూ

మందుల దిగుమతులు

నాణ్యం తగ్గకుండా కట్టుదిట్టాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

విదేశాలనుంచి దిగుమతి చేసుకోబడిన మందులయొక్క నాణ్యం తగ్గకుండా కట్టుదిట్టం చేయడానికి 1957, 1958 లో ప్రభుత్వం తీసుకొన్న చర్యలు మంచి ఫలితాలిచ్చినవని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ 1957-58 వ సంవత్సరపు వార్షిక నివేదిక తెలుపుతున్నది

విదేశాలనుంచి దిగుమతి అయిన మందులను పరీక్షించి, వాటి నాణ్యం తగ్గినట్లయితే వాటిని నాశనంచేయాలని ఆజ్ఞలు చేయబడినట్లుకూడ వార్షిక నివేదిక తెలుపుతున్నది 1956-57 వ సంవత్సరంలో దిగుమతి అయిన మందులనుంచి 19,348 నమూనాలు తీయబడ్డాయి అందులో 1176 పరీక్షకు పంపబడగా 102 నమూనాలు నకిలీ పరిమాణాలు కలిగివున్నవని తేలింది 1957 ఏప్రిల్ 1వ తేదీనుంచి 1957 అక్టోబరు 31 వ తేదీలోగా 11,610 నమూనాలు తీసుకోబడ్డాయి.

కరువు ప్రాంత తెలంగాణాకు, ధాన్యాగారం పోచంపాడుప్రాజెక్టు

[శ్రీ మాదల వీరభద్రరావు]

పోచంపాడు ప్రాజెక్టు తెలంగాణాను గొప్ప ధాన్యాగారంచేయగలుగుతుంది మున్ముందు విద్యుచ్ఛక్తి నుత్పత్తి చేస్తుంది. రామగుండం థర్మల్‌స్టేషన్‌తో కలిసి యీ ప్రాంతంలోనున్న అపార ఖనిజ సంపదను వెలికితీయుటకు, వ్యావసాయిక పారిశ్రామికాభ్యున్నతికిని ఎంతగానో తోడ్పడుతుంది

సుప్రసిద్ధ ఇంజనీరు, కేంద్ర జల విద్యుత్ కమీషన్ సభ్యులైన శ్రీ డా॥ కె యల్ రావుగారి ప్రాజెక్టు గోదావరీ లోయలో అభివృద్ధి పరచగల అత్యుత్తమ ప్రాజెక్టుగా అభివర్ణించారు

డాక్టర్ రావుగారి మాటలనుబట్టి పోచంపాడు ప్రాజెక్టుయొక్క విశిష్టత బోధపడుతుంది ఇటీవల హైద్రాబాద్ యింజనీర్ల ఇన్‌స్టిట్యూట్‌లో వారిచ్చిన ఉపన్యాసం అమూల్యమైనది. పోచంపాడు ప్రాజెక్టును గూర్చి క్లుప్తంగా వివరిస్తాను.

హైద్రాబాద్ - నాగపూరు గ్రాండుట్రంకురోడ్డుమీద, సోన్‌బ్రిడ్జికి ఎగువన 3 మైళ్ళ దూరాన, యీ డాము స్థలమున్నది.

డాము:-

డాము ఎత్తు 133 అడుగులు మానసరీ డాము 3492 అడుగులు నదీ గర్భంలోవుంటుంది. మట్టిడాము ఎడమన 22,032 అడుగులు కుడివైపు 21,454అడుగులు ఇంజనీర్లపరిశీలనా ఫలితంగా నదీగర్భంలో 2, 3 అడుగులలో మంచి గ్రానైట్ రాయి పడుతుందని తేలింది డాము ఎత్తు 133 అడుగుల ఎత్తే గాబట్టి క్లిష్టమైన పి యింజనీరింగ్ సమస్యలూ వుదయించవు

కాల్వలు:-

ఉత్తరకాల్వ 450 క్యూసెక్కుల నీరు ప్రవహించ జేయగలదు. ఇది ఆదిలాబాద్ జిల్లాలో 50 వేల ఎకరాలకు అందుతుంది దక్షిణకాల్వ 4,500 క్యూసెక్కుల నీటితో కాంటూర్ కెనాలు మైదాన ప్రదేశంలో 45 మైలువరకూప్రవహిస్తుంది కొండ అడ్డు తగులుతుంది గాబట్టి యిక్కడ 1 మైలు పొడుగు టన్నెలుతవ్వవలసి వుంది. ఈ దక్షిణకాల్వ కరీంనగర్, వరంగల్లుల పశ్చిమంగాపారి, చివరకు 'హలియా' నదిలోకలుస్తుంది అంటే నాగార్జునసాగరు ఎడమ కాల్వతో సంగమం చేయబడుతుంది. ఈ కాల్వ పొడవు మొత్తం 232మైళ్ళు. 1 కరీంనగరు, 2 వరంగల్లు, 3 ఖమ్మం మెట్టు, 4 నల్లగొండ యీ 4 జిల్లాలలో అత్యధిక ప్రాంతమునూ' నిజాంబాద్ జిల్లాలో కొద్దిపాలాలకు నీరు ప్రవహించుతుంది కాల్వకుడివైపుసగూడా మంచి సారవంతమైన పొలాలు 20 వేలనుండి 50 వేల ఎకరాలవరకూవున్నవి ఇక్కడనుండి 50-100 అడుగుల ఎత్తున పంపింగ్ చేస్తే సుమారు 50 వేల ఎకరాలకు నీరందించవీలుంటుంది ఈప్రాంతాలో 'నూనేరు' ముఖ్యమైనది నీటిని ఒక రిజర్వాయరులో నింపితే 1 లక్ష ఎకరాలకు కరీంనగరు జిల్లాలో పారించవచ్చును

ఈ విధంగా యీ పోచంపాడు ప్రాజెక్టుకింద మొత్తం 20 లక్షల ఎకరాలవరకు సాగవుతుందని సాధారణ అంచనా.

ఖర్చు -

ఇంత విశిష్టమైన ప్రాజెక్టు నిర్మాణమునకగు ఖర్చు 'డాము'నకు 10.5 కోట్ల రూ మాత్రమే కాల్వలకు 52.8 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది పెద్దగా సిమ్మెంటు, ఉక్కులోను, విదేశ ద్రవ్య మారకంలో అవసరం లేకుండానే ప్రాజెక్టుపనులు జరుపుటకు వీలుంది డాము హెడ్ వర్క్సువద్ద మున్ముందు 25వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి 60 శాతి ఎల్ ఎఫ్. చేయుటకుకూడా అవకాశమున్నది

దక్షిణకాల్వ ప్రవహించేవిరియా 64 లక్షల ఎకరాలుంటుంది ఇందులో 24 లక్షల ఎకరాలు కొండ, అడవి ప్రాంతం, 6 లక్షల ఎకరాలు గ్రామాలక్రింద పోతుంది మిగతా మొత్తం 34 లక్షల ఎకరాలలోను 60 శాతి సాగౌతుంది పంపింగ్ స్కీముద్వారా ఉత్తర కాల్వక్రింద సాగయ్యేది కలుపుకొని సుమారు 2 మిలియను ఎకరాలు పల్లపు సాగులోకి వస్తుంది ఈ ప్రాంతంలో వున్న చెరువులకు గోదావరి నీటిని నింపుటద్వారా చెరువులక్రింది ఆయకట్టుకు నీరందించవచ్చును

ఈపోచంపాడులాంటిగొప్ప ప్రాజెక్టు నిర్మాణం చేసుకొనకపోతే, గోదావరి నదీజలాలను సద్వినియోగపరచుకొని తెలంగాణ అభివృద్ధి చెందజాలదు దీంద్వారా 3/4 మిలియను టన్నుల ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయగలం ఇప్పటి రేట్లు ననుసరించి ధాన్యాదుల ధరలు 15 కోట్ల రూపాయలుంటుంది

పోచంపాడు ప్రాజెక్టుయొక్క ఖర్చు రూ 63 కోట్లు ఇది పూర్తి అగుటకు 6సంవత్సరములు పడుతుంది ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల ననుసరించి దీనిని దశలవారీగా కట్టుబడి చేయవచ్చును ప్రతిఫలంగూడా వెంటనే వస్తుంది ప్రజలకు బహుముఖ ప్రయోజనాలు సిద్ధిస్తవి

దశలవారీగా కట్టితే, డాముకు రు 4 కోట్లు, కాల్వలకు రు. 10 కోట్లు, మొత్తం మొదటి దశలో రు 14 కోట్లతో పని సరిపుచ్చవచ్చును కాల్వలు కరీంనగరువరకు తక్కువ లోతు, వెడల్పుతో 3 వేల క్యూసెక్కులు, లైనింగ్ లేకుండా త్రవ్వవచ్చును కరీంనగరు వరకు మొదట్లోన 3 లక్షల ఎకరాలకు నీరు అందించబడుతుంది ఉత్తరంవైపున గూడా కొంతవరకు పంపింగ్ విధానముద్వారా వెంటనే పరిమిత ప్రయోజనాలు చేకూర్చ వీలున్నది ఈ ప్రాజెక్టు నిర్మాణమునకు ప్రజా సహకారం సిద్ధిస్తుంది పోచంపాడు కార్యకలాపాల్లో పాల్గొనుటకు యింజనీరింగు యిన్‌స్టిట్యూట్ తన సంసిద్ధతను తెలిపిందిగూడా. బ్లాకు లెవెలింగ్ సర్వే చేయుటలోను, బిల్డింగు కట్టుబడిలోను, కాల్వల లైనింగులోను తదితర ప్రాజెక్టు పనులలో కృషి చేయదలిచారు దీనివల్ల సాంకేతిక నిపుణుల సహకారములో, ప్రాజెక్టు అందనాలు యింకా తగ్గించడానికి, జాడుపరితనానికి తగిన వాతావరణం కల్గించుకుంది

శాసన సభాదర్శల సందర్శన ఇరిగేషన్, విద్యుత్ శాఖామంత్రి "ఈ ప్రాజెక్టు పని, పరిశీలనలో యిప్పటికే 2 దివిజనులు నిమగ్నులయియున్నారని, 6 నెలలలో పథకపరిశీలన పూర్తి అవుతుందనీ, కేంద్రం నుంచి వచ్చే ఆర్థిక సహాయాన్నిబట్టి అవసరమైతే అందలవారీగానైనా పనే ప్రారంభించడానికి ప్రతిపాదనలున్నవ"ని పేర్కొన్నారు

అయినప్పుడు, శ్రీ బావివాల గోపాల కృష్ణయ్యగారు "పోచంపాడు ప్రాజెక్టును ప్రారంభించనందుకు" తెచ్చిన కోత తీర్మానమును మంత్రి వర్గం ప్రతిపాదించి లోనిపుచ్చుట శోచనీయం

ఇకనైనా ఎట్టి కాలహరణము చేయకుండా తెలంగాణా క్షామపీడిత ప్రాంతానికి ప్రాణప్రదమయిన యీ పోచంపాడు ప్రాజెక్టుకు నత్వరము ఆరంభించుటకు ప్రభుత్వము సర్వసన్నాహాలు చేస్తుందనీ, తెలంగాణ ప్రజానీకం ఆశిస్తున్నది

యిష్టెహారు హాజరి ప్రతివాది న్యాయస్థానం
తాలూకా కొల్లాపురం తే 28-3-1958 నుండి
శ్రీ సయ్యద్ హామీద్ హసన్ సాహెబు
B S C Y Y B న్యాయాధిపతి తాలూకా కొల్లాపురం
సు నెంబరు 9-2-1958
స్వామిరెడ్డి వుజరుదారు,
(ఎదిరి)
సోమిశెట్టి రాజనరశింహ్మయ్య
వ్యాజ్యము
వుజరు వాది

గుడ్డలి రాములు వ॥ బాలయ్య కులం వైశ్య వయస్సు 50 సం॥ రములు వృత్తి వ్యవసాయము నివాసం కొడేరు, తాలూకా కొల్లాపురం మీకు యిరువల్ల తెలియనేయడం ఏమనగా పైవిషయంలో స్వామిరెడ్డి మీకు కొడేరులో వుండె జప్తుచేయబడిన యింటి విషయంలో వుజరుదారి దరఖాస్తు ప్రవేశపెట్టినాడు అట్టివిషయం విచారణకొరకు మీ పేరట ఎన్ని సార్లు సమను జారిచేసినను గ్రామంలో హాజరులేదు అని సమను వాపసు అయినది గనుక, తేది 15-4-1958 11 గంటలకు స్వయం లేక వకీలుద్వార హాజరుఅయ్యి ప్రత్యుత్తరంచేసేది లేనిచో కార్యాయి పరికారం అమల్ కాబడును

తే 28-3-1958 నాచేవ్రాలు వకోర్టు ముద్దెరతో జారిచేయబడినది

శిరస్తేదారు.

నాణ్యమైన 6 వ సంయుక్త వారము
గేవాకలర్ దృశ్యములతో, అనేక ట్రిక్ సీనులతో,
మనోరంజకముగా తయారైన గొప్ప భక్తిదాయకమైన చిత్రం
బసంత్ పిక్చర్సు వారి
శ్రీరామభక్త హనుమాన్
(తెలుగు)
(సంపూర్ణ రామాయణము యొక్క 1½ రీల్ గేవాకలర్‌లో చూపబడుచున్నది)
2 రోజులు మాత్రమే
దీపక్ మహల్ చిత్రా
హైద్రాబాద్ సికింద్రాబాద్.
మార్కండేయ - వరంగల్.
(Cima) (పూర్ణా వారి విడుదల)

6 వ సంయుక్త వారము
పి వి ఎం వారి
* భూకైలాస్ *
తా॥ ఎన్ టి రామారావు, జమున నాగేశ్వరరావు, ఎస్. వి రంగారావు, కమలాలక్ష్మణ్, హెలెన్, గోపీకృష్ణ.
కమల్ అలంకార్ లక్ష్మి
హైద్రాబాద్. సికింద్రాబాద్. వరంగల్.
(Trupix) కర్నాటక్ విడుద

నేటి రాత్రి నేటి రాత్రి
రేడియన్ టి మువీస్ వారి
'తీస్రీగల్లి'
తారలు - శ్యామ, అభిభట్టాచార్య, ప్రేమ్‌అదిబ్, గోప్, పమ్మి.
ప్యాలెస్ మినర్వా
హైద్రాబాద్. సికింద్రాబాద్.
ప్యాలెస్‌లో ఏప్రిల్ 7 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు ప్రత్యేక మ్యాటిని
(Trupix) శ్యామసుందర్ రిలీజ్

అద్భుతమైన 8 వ సంయుక్త వారము
అశోకా పిక్చర్సు వారి
భూలోకరంభ
(తెలుగు)
తా॥ అంజలి, జమినీగణేశన్, రేలంగి, రాజసులోచన, చలం
ప్యారడైజ్ సాగర్ రామాటాకీస్
సికింద్రాబాద్ హైద్రాబాద్ వరంగల్.
[Trupix] ఛమ్రియా విడుదల

నేటి రాత్రి నేటి రాత్రి
శ్రీ ధనశాయి ఫిలిమ్స్
"బలేబావ"
(తెలుగు)
తా॥ జగ్గయ్య, జానకి, రేలంగి, గిరిజ, గుమ్మడి, సి యస్. ఆర్
రాజేశ్వర్- సికింద్రాబాద్.
నేడు 2 ఆటలు 6-0 మరియు 9-15 గం॥
(Cima) ఎస్ ఎన్ ఎ పి విడుదల

రేడియో

హైద్రాబాద్

మంగళవారం ఏప్రిల్ 8

405.4 మీటర్లు (40 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), కార్యక్రమ వివరణ 7-00 తె- వా, 7-15 షేక్ ఖాసిమ్ సాహెబ్ నాదస్వరం (విజయవాడ నుండిరిలే) 7-45 క-వా, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీతపాఠం 8-45 గీత్ భజన్ (భ), 9-00 ప్రసార సమాప్తి

మ॥12-30మిళ్రిమాధురి(భ) 12-50 మ- వా, 1-00 మహిళా సమాజం అభ్యుదయ మార్గము కావ్యకాండ, కడుపునిండా తిండి ప్రసంగము కవి గారిభార్య ఊహా సంభాషణ, అమ్మ పిలుస్తూంది 1-50 తె- వా, 2-00 సుగమ్ సంగీతము (భ), 2-10 ఉ-వా, 2-20 సుగమ్ సంగీత్ (భ), 2-30 ప్రసార సమాప్తి

సా॥ 6-00స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ విశేషాలేమిటి? నందికేశ్వరుడు వ్యవసాయగోష్ఠి, ఫిల్మ్‌గీతం (భ) గ్రామ వికాసము ఆధ్యాత్మిక దృష్టి ప్రసంగము, స్వామి చిరంతనానంద్, ప్రకటనలు ధరలు, వాతావరణం, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ పురాణ కాలక్షేపం, తంగిరాల జగన్నాథశాస్త్రి 7-30 ప్రసంగము (హిందీ) 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 7-50 భక్తిగానం, (భ), 8-00 ప్రభాకాళే రాగ్ శుద్ధ కల్యాణ్, విలంబిత్ (ఏక్‌తాళ్) దృత్ (తీన్‌తాళ్) 8-30 "భజగోవిందం" సంగీత రూపకం నిర్వహణ వి ఎన్ లక్ష్మీనారాయణ్ 9-00 ఆం - వా, 9-15 ఉ-వా, 9-30 నాటిక (హిందీ) 10-15 ప్రభాతకాళే రాగ్ మాల్కోష్ విలంబిత్ (ఏక్‌తాళ్) దృత్ (తీన్‌తాళ్) 10-30 ప్రసార సమాప్తి

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం (ఎ రి) 6-35 ప్రసారతరంగిణి 6-40 భక్తి రంజని (ఎ రి), వెంకటాద్రి సంకీర్తనలు 7-00 తె.వా 7-15 షేక్ ఖాసిమ్ సాహెబ్ నాదస్వరం 7-45 సంగీత శిక్షణ 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30ప్రసార సమాప్తి

మ॥ 1-00 మహిళాసమాజం(హైదరాబాద్ నుండి రిలే) 1-30 శాస్త్రీయ సంగీత్ (భ), ఎస్.వి సుబ్బయ భాగవతర్ సారసాక్ష-పంతువరాళి, పరమాత్ముని- భువనగాంధారి 1-40 హిం-వా, 1-50 తె- వా, 2-00 ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, విశేషాలేమిటి? నందికేశ్వరుడు గేయం వ్యవసాయగోష్ఠి, ఫిల్మ్ గీతం (భ), గ్రామ వికాసము, ఆధ్యాత్మిక దృష్టి ప్రసంగము స్వామి చిరంతనానంద్ ప్రకటనలు, ధరలు వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, పురాణ కాలక్షేపం తంగిరాల జగన్నాథశాస్త్రి 7-30 రాగరసము శైరవి 8-00 హెచ్ టి ఎస్ ఆర్ ఎన్ శాస్త్రి చింతవే జావవా-గౌళ (ఆది) హరినాగభూషణం చేసిన దెల్ల-తోడి (ఆది) త్యాగరాజ నాదోపాసన-బేగడ (ఆది) త్యాగరాజ 8-30 కల్పలత (రి) 9-00 ఆం- వా, 9-15 సాహిత్యనందిని ఆధునిక వాగ్గేయములో హాస్యము 9-30 ఎ ఐ ఆర్ వాద్యబృందము శ్రీవవమ్మ-మాంజి (రూపు) శ్యామశాస్త్రి వెంకటశైల-హమీర్ కల్యాణి (ఆది) సుబ్బరాయ శాస్త్రి, మనసులోని-హిందోళం (ఆది) త్యాగరాజ మోహనరామ- మోహన (ఆది) త్యాగరాజ 10- 0 షేక్ ఖాసిం సాహెబ్ నాదస్వరం 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

నేడే నగరానికి బక్షీరాక

9 వ తేదీన బొంబాయికి ప్రయాణం

హైద్రాబాద్, ఏప్రిల్ 6

రేపు మధ్యాహ్నం హైద్రాబాద్ వస్తున్న కాశ్మీర్ ప్రధాని బక్షీగులాం మహమ్మద్ తీరిక లేని కార్యక్రమంలో పాల్గొంటారు ఆయన 9 వ తేదీన బయలుదేరి బొంబాయి వెడుతారు

రేపు సాయంత్రం 7-30 గంటలకు ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో ఏర్పాటుచేయబడే బహిరంగసభలో బక్షి ప్రసంగిస్తారు ఏప్రిల్ 8న ఆయనకు ఉభయ కార్పొరేషన్లు పౌరసన్మానంచేస్తాయి

కాశ్మీర్ ప్రధాని సాలార్‌జంగ్ మ్యూజియం, ప్రాంతీయ పరిశోధనాలయం, రాజేంద్రనగర్‌లోని కమ్యూనిటీప్రాజక్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శిస్తారు

9వ తేదీ ఉదయం ఆయన విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతారు

ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వ్యాసావళి.-

సమాజ వికాస ప్రాంతాలలో ఆరోగ్య కార్యక్రమాలు

1952 అక్టోబరు 2వ తేదీన హామ్ తాత్మాగాంధీ జయంతినాడు దేశంలో వివిధ ప్రాంతాలలో 55 సమాజవికాస కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి దాదాపు రెండు లక్షల జనాభా గలిగిన మూడువందల గ్రామాలలో యీ కేంద్రాలు ఏర్పడ్డాయి ఈ కేంద్రాలు తిరిగి మూడేసి బ్లాకులుగా విభజించబడ్డాయి ప్రతి బ్లాకులోనూ, వందేసి గ్రామాలున్నాయి వాటి జనాభా దాదాపు 66 వేలు

ఇది బహుముఖమైన కార్యక్రమం ఈ కేంద్రాలలో వ్యవసాయం, పశుపోషణ, పేద్యపు నీటి సౌకర్యాలు ఆరోగ్యం, విద్య, కమ్యూనికేషన్లూ, కుటీర పరిశ్రమలూ, సహకారం యీ మొదలైన రంగాలలో అభివృద్ధి కృషి కొనసాగించబడుతోంది

కార్యక్రమ విస్తరణ

వాటి స్థాపన తదుపరి, ఒక సంవత్సరం అయ్యేసరికి అంచనాలను మించి, ప్రజా సహకారం యీ కార్యక్రమాలకు లభింపజొచ్చింది అంతేకాదు, ప్రజలు "మాకీ కార్యక్రమాలు కావాలి ఈ రకం అభివృద్ధి ప్రణాళికలను రూపొందించండి" అని కోరడం మొదలెట్టారు ప్రజాదరణ యింత విశేషంగా లభిస్తున్నందునఅఖిలభారత ప్రాతిపదికపై శాశ్వత కార్యక్రమంగా జాతీయ విస్తరణ కృషిని ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది

దేశమంతా అయిదువేల బ్లాకులుగా విభజించబడింది ఒకటి రెండేళ్ళపాటు ఆ బ్లాకులలో జాతీయ వికాస కార్యక్రమాలను నిర్వహించిన తరువాత వాటిని మూడేళ్ళపాటు సమాజ వికాస కేంద్రాలుగా మార్చి తీవ్రతరమైన అభివృద్ధి కృషిని సాగిస్తున్నారు

జాతీయ వికాస కార్యక్రమానికీ, సమాజ వికాస కార్యక్రమానికీ తేడా ఏమిటి?

జాతీయ వికాస కార్యక్రమదళలో వ్యవసాయం, తత్సంబంధ కార్యకలాపాలు, సాంఘిక విద్య, సహకారం, అంతంత మాత్రంగా ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించబడతాయి ఇక, సమాజ వికాస కార్యక్రమ దళలో ఆరోగ్యం, విద్య, కమ్యూనికేషన్లూ, కుటీర పరిశ్రమలూ- యీ మొదలైన రంగాలలో బహుముఖంగా అభివృద్ధి కృషి కొనసాగుతుంది ఆ తరువాత తిరిగి మూడేళ్ళపాటు మరింత తీవ్రతరంగా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించబడుతాయి

1961 మార్చి నెలాఖరు నాటికి దేశంలోని గ్రామ సీమలన్నిటిలోనూ జాతీయ వికాస కార్యక్రమాన్ని విస్తరింప చేయాలని నిర్ణయం జరిగింది అందులో నూరింట నాలుగు వంతుల భాగాన్ని సమాజవికాస కేంద్రాలుగా మార్చుతారు

నేడు దేశంలో 2120 జాతీయ వికాస కేంద్రాలు పనిచేస్తున్నాయి వీటివల్ల 2,72,755 గ్రామాలూ, 14 కోట్ల 98 లక్షల జనులూ ప్రయోజనాలు పొందుతున్నారు వీటిలో 500 బ్లాకులలో సమాజ వికాస కార్యక్రమాలూ, 258 బ్లాకులలో తీవ్రతరాభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి

చుట్టూ ఆవరించిఉన్న అంధకారాన్ని చీల్చుకుంటూ దీపకళికలవలె ఈ కార్యక్రమాలు దేశ ప్రజాకంతకూ వికాసాన్ని చేకూర్చాలని భారత ప్రధాని ఒక సందర్భంలో పేర్కొన్నారు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు

ఈ కేంద్రాలలో ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్యసేవా కార్యక్రమాలను మొదట్లో నిర్వహించాలని తలపెట్టబడింది ఆరోగ్య కార్యక్రమంలో ఈ ప్రాథమిక ఆరోగ్యసేవా కేంద్రాలే ప్రధానమైనవి ఈ ప్రాథమిక ఆరోగ్య సేవా కేంద్రాలే ప్రధానమైనవి ఈ కేంద్రాలలో చికిత్సా సౌకర్యాలు ఉంటాయి రోగ నివారణకు కూడా ఇది కృషిచేస్తాయి. ఈ కేంద్రాలలో కనీసం ఆరు మంచాలుగల ఒక వార్డూ ప్రసూతి కేంద్రమూ, చిన్న తరహా శస్త్ర చికిత్సాశాల, చిన్నతరహా పరిశోధనాలయమూ ఉంటాయి ప్రతి కేంద్రానికి మూడు ఉప కేంద్రాలు ఉంటాయి వీటిని అనువైన ప్రాంతాలలో నెలకొల్పుతున్నారు ఆరోగ్య సిబ్బందికి రవాణా సౌకర్యాలుకూడా కల్పిస్తున్నారు

సిబ్బంది

సుశిక్షితులైన సిబ్బందికి కొరత ఉండడం మూలకంగానూ, ఆర్థిక వనరులు పరిమితం కావడం చేతనూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోక్రింద పేర్కొన్న విధంగా సిబ్బంది పనిచేస్తున్నారు

1 మెడికల్ ఆఫీసర్ ఒకరు, 2 కాంపౌండరు ఒకరు, 3 ఆరోగ్యసంరక్షకురాలు ఒకరు, 4 మంత్రసానులు నలుగురు, 5 శానిటరీ ఇన్‌స్పెక్టరు ఒకరు, 6 వాల్లవ తరగతి సిబ్బంది ఇద్దరు

ప్రాథమికవైద్య కేంద్రానికి మెడికల్ ఆఫీసరే అధిపతి ఆయన కేంద్రంలోని గ్రామాలకు తిరిగి ఆరోగ్యసేవా కార్యక్రమాలను పర్యవేక్షిస్తారు సిబ్బందిచేసే పనినికూడా తనిఖీ చేస్తారు

కార్యక్రమం

ఈ కేంద్రాల ఆరోగ్య కార్యక్రమం క్రింది విధంగా ఉంది

1 వైద్య సహాయం, 2 ప్రసూతి (బాయిలాకు శిక్షణ), 3 పరిసర పారిశుద్ధ్యం, 4 అంటువ్యాధుల నివారణ (మలేరియా నివారణకు ప్రాధాన్యం) 5 ఆరోగ్య సమాచారానికి సంబంధించిన లెక్కల సేకరణ, 6 ఆరోగ్య సూత్రాలప్రచారం, 7 పాఠశాలలలో ఆరోగ్యసేవ, 8 కుటుంబ నియంత్రణ

ఇతర రకాల వ్యాధుల చికిత్సకు కూడా త్వరలోనే యీ యీ కేంద్రాలలో అఖిలభారత ప్రాతిపదికపై సౌకర్యాలు కల్పించబడతాయి

పర్యవేక్షణ, సమన్వయం

ప్రాథమిక ఆరోగ్యసేవా కేంద్రాల కృషిని జిల్లావైద్యశాఖ ఆఫీసర్లూప్రజారోగ్యశాఖ ఆఫీసర్లూ పర్యవేక్షిస్తారు ఆయా ప్రాంతాలలో నిర్వహించబడుతున్న ఆరోగ్య కార్యక్రమాలన్నిటినీ వారు సమన్వయ పరుస్తారు వీరు ఆ కేంద్రాల సలహా సంఘాల సమావేశాలకు హాజరై ఆరోగ్య పథకాలను రూపొందించడంలోనూ, వాటికి లక్ష్యాలు నిర్ణయించడంలోనూ తోడ్పడుతారు

బడ్జెట్

తొలి పంచవర్ష ప్రణాళికలో యీ కార్యక్రమానికి 20 కోట్ల రూ కేటాయించబడింది రెండవ ప్రణాళికలో బహుముఖమైన సమాజాభివృద్ధి కార్యక్రమాలకు రెండువందల కోట్ల రూలు ప్రత్యేకించారు ఇందులో సమాజ వికాస కేంద్రాలలో నిర్వహించబడే ఆరోగ్య కార్యక్రమాలకు 20 కోట్ల రూలు కేటాయించారు

రాష్ట్ర ప్రభుత్వాలుకూడా ఆయా జాతీయ వికాస కేంద్రాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పడానికి అదనంగా మరో 23 కోట్ల రూలు కేటాయించారు

ప్రజా సహకారం

గ్రామసీమలలో ఆరోగ్య సేవా కార్యక్రమాలు జయప్రదం కావాలంటే, ప్రజాసహకారం ఎంతఅయినా అవసరం వైద్య చికిత్సా సౌకర్యాల కల్పనకుతోడు రోగ నివారణ కృషి కూడా నిర్వహించబడినప్పుడు ప్రజా సహకారం విశేషంగా లభిస్తుంది అందువల్ల ఆరోగ్యసిబ్బంది యీ రెండు కార్యక్రమాలకు సమన్వయ పరచవలసివుంది

గ్రామీణ ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణలో స్థానిక ప్రజలుకూడా ఇతోధిక ప్రోత్సాహం చూపాలి ఆరోగ్య సూత్రాల ప్రచారానికివిశేష ప్రాధాన్యమివ్వాలి

రంజాను పండుగకు సౌకర్యాలు

హైద్రాబాద్, ఏప్రిల్ 6

1942 సం పు. వారపు సెలవల చట్టం అమలులోవున్న ప్రాంతంలో పదరుచట్టంలోని3వ సెక్షనులోని1వసబ్ సెక్షను 4వ సెక్షనులను 8-4-58నుండి 21-4-58 వరకు 14 రోజులు రంజాన్ పండుగ సందర్భంగా తాత్కాలికంగా అమలు నిలిపివేయుటకు ప్రభుత్వం నిశ్చయించింది అయితే యీ ప్రాంతంలోని పాపు యజమానులు 1958 రంజాను పండుగ వెళ్ళిన 30 రోజులలోగా, పై 14 రోజులలో ఉన్న సెలవులకు మారుగా, తిరిగి జీతముపై సెలవును తమ ఉద్యోగులకు మంజూరు చేయాలి

అదేవిధంగా 8-4-58 నుండి 21-4-58 వరకు 14రోజులు, రంజాన్ పండుగ సందర్భంలో 1951 సం పు హైద్రాబాదు పాపులు ఎస్టాబ్లిష్‌మెంట్లచట్టంలోని 7వ సెక్షన్ 1వ సబ్ సెక్షన్, 9,10 సెక్షన్లు, 13వ సెక్షను 1వ సబ్ సెక్షను, 14,15 సెక్షన్లు అమలు కూడా తాత్కాలికంగా నిలిపివేయబడింది అయితే ఏ దుకాణంకూడా రాత్రి 12 గంటల అనంతరం తెరచి ఉంచరాదు. ఎక్కువపని చేసిన సిబ్బందికి చట్టంలో పేర్కొన బడినట్లు ఎక్కువ పనిగంటలకుజీతము లెక్కగట్టిఇవ్వాలి

. . .

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

సందర్భంగా, ఆకాశవాణి హైదరాబాదు కేంద్రంనుండి 7-4-58సా॥6-15 గంటలకు ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్‌గారి ప్రత్యేక సందేశం ప్రసారం చేయబడుతుంది

కార్మిక సెక్రటేరియట్ రద్దు నిర్ణయం

ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షుడు శ్రీ జి. సంజీవరెడ్డి తీవ్ర విమర్శ

సిర్పూరు, ఏప్రిల్ 6

కార్మిక సెక్రటేరియట్‌ను రద్దుచేసి దానిని హోం సెక్రటేరియట్‌లో విలీనం చేయడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము నిర్ణయించినందుకు రాష్ట్ర ఐ ఎన్. టి యు సి అధ్యక్షుడు శ్రీ జి సంజీవరెడ్డి తీవ్రముగా విమర్శించారు

శ్రీ సంజీవరెడ్డి నేడొక ప్రకటనలో కార్మిక శాఖకు రద్దు చేయడంద్వారా ప్రభుత్వం శ్రామిక జనులకు చాల అన్యాయం చేసిందన్నారు కార్మిక శాఖకు ప్రత్యేక సెక్రటేరియట్ ఉన్నప్పుడు కూడ కార్మిక సమస్యల పట్ల సకాలానికి చర్యలు గైకొనబడేవి కాదు అలాంటప్పుడు కార్మిక సెక్రటేరియట్‌ను రద్దు చేస్తే యిక ప్రభుత్వం కార్మిక సమస్యలకు చాలతక్కువ ప్రాధాన్యమునుయిస్తున్నదనిస్పష్టపడుతున్నది

కార్మిక సమస్యలు యింతక్లిష్టంగా ఉండగా, దేశం సోషలిస్టు సమాజము వైపు పురోగమిస్తుండగా, అందు కార్మికులు ప్రముఖ పాత్రను నిర్వహించవలసి ఉండగా ఆవిధంగా కార్మిక సెక్రటేరియట్‌ను రద్దుచేయడం రాష్ట్రకార్మిక సంక్షేమానికితీరని లోటును కలిగిస్తుంది

అందువలన ప్రభుత్వం తమ నిర్ణయాన్ని పునః పరిశీలించి కార్మిక జనశ్రేయస్సు దృష్ట్యా సత్వరం కార్మిక సెక్రటేరియట్‌ను నెలకొల్పాలని శ్రీ సంజీవరెడ్డి ప్రభుత్వాన్ని కోరుతున్నారు (ఎ ఎన్ ఎస్)

భీమా కార్పొరేషన్ నిర్వహణ

ఉద్యోగుల భాగస్వామ్యాన్ని స్వార్థపరులు వ్యతిరేకిస్తున్నారని ఫెడరేషన్ కార్యదర్శి వైష్

హైద్రాబాద్, ఏప్రిల్ 6

ఇన్స్యూరెన్సు ఇన్‌స్పెక్టర్లజాతీయ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ గిరిజా శంకర్ వైష్ నిన్న యిక్కడ ఫెడరల్ కౌన్సిల్ రెండు రోజుల సమావేశంలో ప్రసంగిస్తూ కొందరి అవినీతిని అరికట్టగలదేమోనని ఉద్యోగులు జీవిత భీమా కార్పొరేషన్ మేనేజిమెంటులో పాల్గొనడానికి కార్పొరేషన్ అధికారులు సమ్మతించడం లేదన్నారు ఇప్పుడు కార్పొరేషన్‌లో కొద్దిమంది అందు యిష్టంవచ్చినట్లు చెలాయిస్తున్నారు

భీమా ఉద్యోగులు వ్యాపారాన్ని వృద్ధిచేసి, పాలసీలుగలవారికి చేవచేస్తూనే తమ యిబ్బందుల విషయమై సమరం జరపాలన్నారు

దేశమంతటి నుండి 200 మంది ప్రతినిధులు హాజరైనారు

ఆహ్వానసంఘ అధ్యక్షుడు శ్రీ ఎం ఏ దేశాయ్ సర్వీసు భద్రత తమ తొలి అభ్యర్థన అన్నారు తమకు రు. 150 కనీస వేతనంతో ప్రారంభం కావాలన్నారు. ఏజంట్ల కమీషన్ 35 శాతానికి పెంచాలన్నారు

రష్యా, అమెరికా మధ్య ఫిల్ముల వ్యాపారం

ప్రఖ్యాతహాలీవుడ్ హాస్యనటుడు బాబ్ హోప్ అభిప్రాయం

న్యూయార్క్, ఏప్రిల్ 6

మాస్కోనుండి తిరిగివచ్చిన ప్రఖ్యాత హాలీవుడ్ హాస్యనటుడు బాబ్ హోప్ తనకు సోవియట్ దేశములో "అద్భుతమైన ఆదరాభిమానాలు" లభించినందుకు ఎంతోముగ్ధుడనయ్యానని చెప్పినట్లు 'న్యూయార్క్ టైమ్సు' పత్రిక వ్రాసింది మాస్కోలో తాను సాంస్కృతిక మంత్రివర్గశాఖ అధికారులతో తన యిటీవలి చిత్రాన్ని ప్రదర్శించే అవకాశంగురించి చర్చించిన విషయాన్ని ప్రస్తావిస్తూ చిత్రాల్ని యిచ్చిపుచ్చుకోవడములో మనకో వర్తకసంబంధాలను నెలకొల్పుకోవాలని వారు కుతూహలంగా ఉన్నారు అలాంటప్పుడు మనముకూడా అలా యెందుకుచేయరాదో అర్థంకావడములేదు అన్నారు బాబ్ హోప్ సోవియట్ సాంకేతిక నిపుణుల పద్ధతులకు ఆయనెంతో ముగ్ధుడయ్యాడనికూడా ఆ పత్రిక వ్రాసింది (టాస్)

ఒకే కాన్పులు ముగ్గురుపిల్లలు

కాళహస్తి, ఏప్రిల్ 6

ఇక్కడికి సమీపంలోగల కనమనంబేడు గ్రామంలోని శ్రీమతి కొమ్మల నాగమ్మఅనే స్త్రీ యిక్కడి ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక కాన్పులు ముగ్గురు పిల్లల్ని కన్నది అందొక ఆడశిశువు చనిపోయింది మిగిలిన యిద్దరగా శిశువులుగా ఉన్నారు

మూఢ విశ్వాసంవలన ప్రాణాలకే ముప్పు

పఠాన్‌కోట, ఏప్రిల్ 6

తమ మూఢ నమ్మకాలవలన పఠాన్‌కోట తాలూకా కోలికిఖాన్ గ్రామానికి చెందిన యువ దంపతులు తమ ప్రాణాలనే కోల్పోయారు

తమను దెయ్యాలూ, భూతాలు వెన్నాడుతున్నవని నమ్మినవారు మంత్రవేత్త అనబడే సంసార్ సింగ్ వద్దకు వెళ్లారు వారివి ఆ భూతాల బారినుండి తప్పించే ఉద్దేశంతో సంసార్ సింగ్ ఇనుపగొలుసులు, లాగీలతో వారిని కొట్టాడు ఫలితంగా ఆ దంపతులు వెంటనే అక్కడే చనిపోయారు ఈ సమాచారంచేరగానే పోలీసులు వచ్చి సంసార్ సింగ్‌ను అరెస్టు చేశారు

హరిజనులు మత్తుపానీయాలను వర్జించాలి

ముఖ్యమంత్రి ఉద్బోధ

హైద్రాబాద్, ఏప్రిల్ 6

అస్పృశ్యతా నివారణపై భారతీయ అణచబడిన తరగతుల శీర్షముగ్ధ సమావేశాన్ని యేర్పాటుచేసింది శ్రీమతి సుమిత్రాదేవి ఎంఎల్ ఏ అధ్యక్షత వహించారు

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి యీ సమావేశంలో ప్రసంగిస్తూ అంటరానితనాన్ని నిర్మూలించడానికి సాధ్యమైనంతవరకు కృషి అభినందించారు ప్రభుత్వం అట్టి కృషిలో ఎప్పుడూ సహకరించగలదని ఆయన వాగ్దానం చేశారు హరిజనులు మత్తుపదార్థాల్ని సేవించక దేశ సంక్షేమానికి కృషి చేయాలని ఆయన ఉద్బోధించారు

ప్లానింగ్ మంత్రి శ్రీ వి బి రాజు ప్రసంగిస్తూ హరిజనులు రాజకీయ సమస్యలనుగాక సాంఘిక సమస్యల్ని పరిష్కరించడానికి పూనుకోవాలన్నారు

శ్రీమతి సుమిత్రాదేవి హరిజనులు అన్ని రంగాలలో పురోగమించారన్నది

సాంస్కృతిక కార్యక్రమం, ఫిల్ము ప్రదర్శనంతో ఉత్సవం ముగిసింది

బొంబాయిలో బక్షికి ఘనస్వాగతం

బొంబాయి, ఏప్రిల్ 6

కాశ్మీర్ ప్రధాని బక్షి గులాం మహ్మద్ నేడు ఢిల్లి నుండి యిక్కడికి రాగానే శాంతాక్రూజ్ విమానాశ్రయములోఅఖండస్వాగతమివ్వబడింది

బొంబాయి మేయర్, ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కాంగ్రెసు నాయకులు కూడ విమానాశ్రయానికి వచ్చి బక్షికి పూలమాలలు వేశారు

ఆయన రేపు విమానంలో హైద్రాబాద్ వెళ్ళి బుధవారం తిరిగి యిక్కడికి వస్తారు

కాశ్మీర్ ప్రధాని ప్రసంగం

హైద్రాబాద్, ఏప్రిల్ 6

నేషనలిస్టు కాశ్మీరు ఫ్రంట్ ఆవ్వాన ఏప్రిల్ 7వ తేదీన ఎగ్జిబిషన్ గ్రౌండులో జమ్మూ-కాశ్మీరు ప్రధాన మంత్రి ప్రసంగించే బహిరంగసభా కార్యక్రమాల నివేదికను ఆకాశవాణి, హైద్రాబాదు కేంద్రంవారు ఆరోజు రాత్రి 10 గంటలకు ప్రసారం చేస్తారు అందులో ముఖ్యమంత్రి ప్రసంగ భాగాలుకూడా ఉంటవి

ప్రవర్తన నియమావళి సవరణ

హైద్రాబాద్, ఏప్రిల్ 6

ప్రభుత్వోద్యోగుల ప్రవర్తన నియమావళికి దిగువ సవరణలు చేయబడినవి - 29 ఎ నిబంధనలో దిగువ ఉపనిబంధన 3 చేర్చుకోవాలి 3 అధికారి కొడుకు, కూతురు లేక ఆయనపై ఆధారపడిన వ్యక్తి ఉద్యోగముచేస్తున్న సంస్థకు ఒక కంట్రాక్టుగానీ, లేక ఏదైనా సహాయంగానీ చేయవలసిన సందర్భంలో,సదరు విషయమును తెలియపరచి,ఆ అధికారి ఆ కేసు విషయంలో ఎట్టి చర్యలు తీసుకోకుండా మానుకోవాలి అటువంటి పరిస్థితుల్లో, సమానమైన హోదాగల లేక పై హోదాలగ మరొక అధికారిఎవరైనా యీ కేసును పరిష్కరించ వలసిందని సిఫార్సు చేయాలి"

అజ్ఞానం, మూఢ విశ్వాసాలను జయించనిదే అభ్యుదయం సాధించినా వ్యర్థమే

ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ సందేశం

1959 ఏప్రిల్ 7 వ తేదీన ప్రపంచ ఆరోగ్యదినోత్సవం సందర్భంగా ఆలిండియా రేడియో హైద్రాబాద్ కేంద్రము నుండి ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేనసచార్ దిగువ సందేశం యిచ్చారు

గత పదిపండ్లుగా ఏటేటా ఏప్రిల్ 7 వ తేదీన మనము ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుపుకుంటున్నాం ప్రజారోగ్యానికి సంబంధించిన సమస్యలపై ప్రజలదృష్టినికేంద్రీకరింపజేయుటకూ ఈ రంగంలో మన జయాపజయాలను సమీక్షించుకొని భవిష్య కార్యక్రమానికి రూపురేఖలు దిద్దుకోటానికీ, ఇటువంటి ఉత్సవాలు ఉపకరించగలవు రుగ్మత,దారిద్ర్యం,అజ్ఞానం మొదలగు వాటితో నింతరం పోరాటం సాగుతున్న మనదేశానికి యీ ఉత్సవాల ప్రాముఖ్యం చాలా ఉంటుంది

శాస్త్ర విజ్ఞానం

ఈ ఏడు ఈఉత్సవాలు నిర్వహించటానికి "పదేండ్ల ఆరోగ్యాభ్యుదయం" అనే విషయం ప్రధానంగా గైకొనబడింది స్థూలంగాచూస్తే గత దశాబ్ద కాలం మనకేకాదు, యావత్ప్రపంచానికి అతి ప్రధానమయినది అనేక సాంకేతికరంగాలలో ఈ దశాబ్దకాలంలో బ్రహ్మాండమైన అభివృద్ధి సాధింపబడింది ఆరోగ్య వైద్య రంగాలలో సైతం ఆశ్చర్యకరమయిన విధముగా అభివృద్ధి కనిపించింది కొత్త కొత్త మందులు, టీకాలు, క్రిమిసంహారపదార్థాలు, వైద్యచికిత్సా పరికరాలు, చికిత్సలో సద్యఃఫలదాయకమైన అధునాతన విధానాలు ప్రత్యక్షంగా అమలులోకి వచ్చినవి యింతవరకు మొండి వ్యాధులనుకున్న వాటిని నయంచేయగల అవకాశం చిక్కింది శాస్త్రీయ విజ్ఞానము, ఆరోగ్య వైద్య విషయాలకు సంబంధించిన ప్రత్యక్షఅనుభవాలు పరస్పరం మార్చిడి చేసుకొనే పద్ధతి, ప్రపంచానికి చాటి చెప్పే అలవాటు యీ పదేండ్లకాలంలో ఎన్నడూలేనంతగా వృద్ధిచెందింది ఈఅభివృద్ధి సాధన కృషిలో ప్రపంచ ఆరోగ్యసంస్థ నిర్వహించిన పాత్ర ప్రశంసాపాత్రమైనది

రాష్ట్రంలో జరిగిన కృషి

మనరాష్ట్రంలో ఆంధ్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అవతరణకు ముందు తరువాత కూడా ఆరోగ్య, వైద్య రంగాలలో చెప్పుకోదగిన కృషి జరిగింది మశూచి, కలరావంటివ్యాధుల స్వభావ తీవ్రత చాలావరకు తగ్గింది ప్లేగువ్యాధి పూర్తిగా నిర్మూలింపబడినది మలేరియా నివారణకు అనుసరించబడుతున్న నూతన విధానాలవల్ల పూర్తి సత్ఫలితాలు కలగుతున్నవి తద్వారా మలేరియా వ్యాధి నిర్మూలనకు పెట్టేఖర్చు బాగా గిట్టుబాటవుతున్నదన్నమాట ప్రస్తుతంమనరాష్ట్రములో మలేరియా నివారణ జాతీయ పథకంక్రింద 9 దళాలు విజయవంతంగా పనిచేస్తున్నవి బోరదళాలు వ్యాధి నివారణకుకూడా గట్టిచర్యలుగైకొనబడినవి ప్రజాబాహుళ్యం మొత్తంమీద నిర్వహించబడుతున్నది బిసిజి టీకాల ఉద్యమంవలన భయంకరమైన క్షయవ్యాధి కూడా తగ్గుముఖం పడుతున్నది శిశు జన్మపూర్వ, జన్మానంతర పరిస్థితులలో అత్యవసరమయిన చికిత్సా సౌకర్యాలు ఏర్పాటుచేస్తూ అనేక మాతా శిశుసంక్షేమకేంద్రాలు ప్రగతిశీలాలు పనిచేస్తున్నవి. ఆరోగ్యమునకు అత్యంతావశ్యకములయిన పోషక పదార్థాలు, చుట్టు ప్రక్కల పారిశుద్ధ్యం, నీటిసప్లయి, మురుగు పారుదల మొదలగు సమస్యలు తుణ్ణముగా పరిశీలించబడి వాటి పరిష్కారానికి ఏర్పాట్లు జరుగుతున్నవి. వ్యాధులు రాకుండా నివారించటంలోనూ వచ్చిన వాటిని నయం చేసుకొనటములోనూ ప్రజారోగ్యమునకు సంబంధించి అన్నిరంగాలలోనూ చెప్పుకోదగిన అభివృద్ధి సాధించబడింది యీ సాధన కృషిలో ప్రపంచ ఆరోగ్యసంస్థ ఉదారంగా మనకు చేసిన అనల్పసహాయానికి మనం సర్వదా కృతజ్ఞులము

పౌరుల బాధ్యతలు

ప్రజారోగ్యరంగంలో అభివృద్ధి సాధించబడటంతోపాటు అసలు ప్రజారోగ్య సాధన లక్ష్య నిర్వచనంలోనే కొత్తమార్పు జరుగుతూఉండడం ఒక ముఖ్య విశేషం ప్రస్తుతం వ్యాధిని నయం చేసుకోటానికంటే వ్యాధి రాకుండా నివారించే సమస్యల కెక్కువ ప్రాధాన్యంరావటమే యీ మార్పు వచ్చినదానిని నయం చేసుకొనటమనే వ్యతిరేక అర్థంలో కాకుండా, రాకుండా నివారించుటఅనే అనుకూలార్థముతో ప్రస్తుతం ప్రజారోగ్య లక్ష్యం నిర్వచించబడుతున్నది ఇప్పుడు ప్రజారోగ్యమంటే కేవలం అశక్తత, బలహీనత, రుగ్మతలేమి మాత్రమే కాదు సంపూర్ణ దైహిక, మానసిక, సాంఘిక సంక్షేమ స్థాయినే యిప్పుడు ప్రజారోగ్యమని పేర్కొంటున్నాం అంతేకాక ప్రజారోగ్య సమస్యల పరిష్కారబాధ్యత కేవలం ప్రభుత్వానికి, మునిసిపాలిటీకి చెందిన ఏ కొద్దిమంది ప్రజారోగ్యశాఖాధికారులది మాత్రమే కాదనీ తన ఆరోగ్యమే కాకుండా యావత్తుజాతి ఆరోగ్య రక్షణ ప్రతి పౌరుని బాధ్యతఅనీ యిప్పుడిప్పుడే సర్వత్రా గుర్తించబడుతూ ఉండడం వలన క్రమంగా అనుకూల వాతావరణము ఏర్పడుతున్నది దేహ పారిశుద్ధ్యానికి సంబంధించిన కొన్ని ప్రాథమికసూత్రాలను తూచా తప్పకుండా అనుసరిస్తే ప్రజారోగ్యానికి చెందిన అనేక సమ

నేటి రాత్రి
రత్నదీప్ పిక్చర్స్ వారి
* సాక్షి గోపాల్ *
తా॥ భారత్ భూషణ్-మిస్
సందా-మదన్ పురి-అచల-
మినోముంశాజ్
రాయల్ & లిబర్టి
హైదరాబాద్ హైదరాబాద్
త్రిసీరీకాంబైనేషన్ రిలీజ్
(Tr p1X)

వివాహ మహోత్సవం

హైదరాబాద్ ఏప్రిల్ 6

సికింద్రాబాదు మే చురు శ్రీ అన్నం విశ్వనాథ రావు అన్నకుమారుడు చి॥ సంజీవరావుకు వ్యాపారస్తుడు శ్రీ తుంగ రామదాస్ కుమార్తె చి॥ సౌ॥ శాంతికి వివాహం నిన్న ఉదయం ప్రతాపగిరిక్షేత్రంలో వైభవముగా జరిగింది గవర్నర్ దంపతులు, ముఖ్యమంత్రి, ఇరు మంత్రులు, హైకోర్టు న్యాయమూర్తులు తదితర అధికార అనధికార ప్రముఖులు ఇతరులైనారు

పెండరు నోటీసు

హైదరాబాదు బ్రాంచ్ గేజ్ స్టేషనునుండి ఒక సంవత్సరము వరకు, అనగా ఏప్రిల్ 1958 నుంచి 1959 మార్చి 31 వరకు రైలు బొగ్గును ఉస్మానియా జనరల్ ఆస్పత్రి గోదామునకు (లోనికి) తెచ్చుటకై సీలుచేయబడిన టెండర్లు కోరబడుచున్నవి ప్రతిమాసము సుమారు 44 టన్నుల బొగ్గు తేవలసియుండును

రు 300 మూడు వందల రూపాయలు సంచకరము (అర్నెస్టు డిపాజిట్) తో సహా టెండర్లు 1958 ఏప్రిల్ 15 వ తారీఖులోగా క్రింద ఉదహరింపబడిన అధికారికి పంపవలయును టెండర్లు 1958 ఏప్రిల్ 16 వ తేదీ ఉ॥ 11 గంటలకు తెలుపబడును తక్కువ రేట్లను అంగీకరించుటకు గాని, నిరాకరణకు కారణములు తెలియజేయుటకుగాని బాధ్యత లేదు

ఆ మోదింపబడిన టెండరుదారు మూడు రోజులలోగా యీ ఆఫీసు నందుగల నమూనా పత్రము ప్రకారము స్టాంపువేయబడిన పత్రమును వ్రాసి యీయవలెను

ఎం. బహదూర్ ఖాన్
సూపరింటెండెంటు
ఉస్మానియా జనరల్ ఆస్పత్రి, హైదరాబాదు-ద

16 వ (సోలో) వారం
ఎ. వి. ఎమ్. వారి 'భాభి'
ప్రభాత్ - హైదరాబాద్.
నేడు 2 ఆటలు 6-15, 9-30 గం॥
(Irupix) కర్నాటక విడుదల.

న్యాయ కార్యనిర్వహణ శాఖల విభజన

న్యాయప్రమాణాలను నిలబెట్టాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రధాన న్యాయమూర్తి ఉద్ఘాటన

(స్వ వి)

గుంటూరు, ఏప్రిల్ 6

"ప్రజలకు లభ్యమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను రాజ్యాంగ చట్టం ప్రకారం నిలపటానికి, అంతే గాక న్యాయ నిర్వహణశాఖకు గల స్వాతంత్ర్య ప్రతిపత్తిని నిలపటానికి న్యాయ కార్యనిర్వహణ శాఖల విభజన అవసరమయింది ఆరంభములో ఈ విభజన వలన శాంతి భద్రతల నిర్వహణ కష్టం ఔతుందనే అభిప్రాయం ఒకటి ఉన్నది కాని అనుభవం వలన ఈవిభజన వాంఛనీయమే గాక, జయప్రదం గూడ అయిందనితేలింది" అనిఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (శ్రీ) పి చంద్రారెడ్డి మొన్న జిల్లా కోర్టు భవనములో న్యాయ, కార్య నిర్వహణ శాఖల విభజనకు ప్రారంభోత్సవము చేస్తూ ఉద్ఘాటించారు

ఆ సందర్భంలో జరిగిన మహాసభకు పలువురు అధికారులు, లాయర్లు విచ్చేశారు

గుంటూరుజిల్లా సెషన్స్ జడ్జి జనాబ్ సఫ్రుద్దీన్ అహ్మద్ స్వాగత వచనాలు పలుకుతూ, ఈ న్యాయ, కార్య నిర్వహణ శాఖల విభజన వలన రాగల సదుపాయాలు అందరు అంగీకరించినవే అని, బలవత్తరమైన స్వతంత్ర ప్రతిపత్తిగల న్యాయ నిర్వహణ మన ప్రజాస్వామిక వ్యవస్థలో అత్యవసరమని గుర్తించడమైనదని, సరిఅయిన న్యాయాన్ని ప్రజలకు అందజేయటానికి ఈ విభజన తోడ్పడగలదని అన్నారు

ఈనాటినుంచీ ఇక గుంటూరులో అదనపు జిల్లా కోర్టు ఒకటి స్థాపించబడుతున్నదని, దీనిస్థాపనతో ఇకజిల్లా మొత్తంమీద 16 న్యాయస్థానాలు ఉండగలవని, స్పెషలరీ సబ్ మేజిస్ట్రేట్లు అడిషనల్ మొదటితరగతి మేజిస్ట్రేట్లు వీరి స్థానంలో మొదటి తరగతి మేజిస్ట్రేట్లు, రెండవ తరగతి మేజిస్ట్రేట్లు ఉంటారనీ జిల్లా జడ్జి అన్నారు

గుంటూరు, తెనాలి, రేపల్లె సత్తెనపల్లి, నరసరావుపేట, ఒంగోలు, వినుకొండ, బాపట్ల, మంగళగిరి, పొన్నూరులలో 2 వ తరగతి మేజిస్ట్రేట్లు, గుంటూరు, తెనాలి, బాపట్ల, నరసరావుపేట, ఒంగోలులలో మొదటితరగతి మేజిస్ట్రేట్లు ఉంటారనీ, ఒంగోలు పొన్నూరులలో బెంచి కోర్టులు రద్దు అయినవనీ జిల్లా జడ్జి అన్నారు

గుంటూరు జిల్లాలో న్యాయ, కార్య నిర్వాహణ శాఖల విభజనను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులైన శ్రీ పి. చంద్రారెడ్డి ప్రారంభం చేయుట చాలా ముదావహమనీ అన్నారు

ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి చంద్రారెడ్డి మాట్లాడుతూ శాముమరల గుంటూరుకు వచ్చి ఇచ్చటి మిత్రులను కలుసుకోవటానికి చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు

న్యాయ, కార్య నిర్వాహణశాఖల విభజన గూర్చి ప్రసంగిస్తూ ఈ విభజన కార్యక్రమం సంయుక్త మద్రాసు రాష్ట్రంలో ఆనాటి ముఖ్య మంత్రి స్వర్గీయులయిన పి ఎస్ కొమారస్వామి రాజ యాజమాన్యాన ఆరంభింపబడి ఈ నాటికి ఆంధ్రలోని మొత్తం జిల్లాలలో పరిసమాప్తమైనదనీ, కృష్ణా, గుంటూరు, తూర్పు గోదావరి జిల్లాల్లో ఈ నాటి నుండి విభజన కార్యక్రమం అమలునకు వచ్చిందనీ అన్నారు

న్యాయ, కార్య నిర్వహణ శాఖలు విభజన చేయటంలో ఉద్దేశం రెండు శాఖలను సరియయిన పంథాలో నడిపించటమేనని, ఈ రెండుశాఖలవారు ఒకరినొకరు విమర్శించుకొనరాదనీ, ప్రధాన న్యాయమూర్తి అన్నారు

న్యాయానికి సంబంధించిన ఉన్నత ప్రమాణాలను నిలబెట్టి, వాటిని పెంపొందించటమే పరమాశయంగా పెట్టుకొని నిష్పక్షపాతంగా, సమర్థవంతముగా న్యాయాన్ని ప్రజలకు అందజేయాలనీ, అప్పుడే ప్రజలలో న్యాయ స్థానాలపట్ల గౌరవ విశ్వాసాలు అలవడగలవనీ అన్నారు.

ఈనాటివిభజనకు సంబంధించిన పథకం పూర్తిగా విజయవంతం కావటానికి న్యాయాధికారులు అన్నివిధాలా కృషిచేయాలనీ, వారిశక్తి సామర్థ్యాల మీద, తెలివితేటలమీద అవిజయము అనేది ఆధారపడి ఉన్నదనీ ప్రధాన న్యాయమూర్తి అన్నారు

న్యాయంఅనేది అందజేయటంలో వెనుకంజవేయరాదనీ, ఏమి సంభవించినా న్యాయాన్ని అందజేయాలిఅనే సిద్ధాంతంతోనే న్యాయమూర్తులు పని చేయాలనీ, మనరాష్ట్రంలో, న్యాయం మంచి పేరు ప్రతిష్ఠలను సమార్జించుకొన్నదనీ అన్నారు

అనంతరం అడిషనల్ డిస్ట్రిక్టుఅండ్ సెషన్స్ జడ్జి కోర్టును ప్రధాన న్యాయమూర్తి తెరిచారు

అంబేద్కర్ జన్మదినం

సికిందరాబాద్, ఏప్రిల్ 6

నిమ్నజాతివారిలో ప్రముఖుడైన స్వర్గీయ డా॥ బి ఆర్ అంబేద్కర్ జన్మదినోత్సవాన్ని ఏప్రిల్ 14 వ తేదీన వైభవోపేతంగా జరపాలని పార్టీ సభ్యులు, సానుభూతిపరులకు ఆంధ్రప్రదేశ్ రిపబ్లికన్ పార్టీ ప్రధాన కార్యదర్శిని శ్రీమతి జె ఈశ్వరీ బాయి విజ్ఞప్తి చేస్తున్నది

సమాజాభివృద్ధిలో రెవిన్యూ అధికార్ల పాత్ర

హైదరాబాద్, ఏప్రిల్ 6

1957 ఫిబ్రవరి 15వ తేదీన జారీ చేసిన ఉత్తర్వులను బట్టి, ఆంధ్ర ప్రాంతంలోని రెవిన్యూ డివిజనల్ అధికార్లకు సమాజాభివృద్ధి కార్యక్రమాలతో సంబంధ మేర్పరచబడి, వారికి కొన్ని విధులు కేటాయించబడినవి ఇదేవిధంగా, తెలంగాణా ప్రాంతంలోని డిప్యూటీ కలక్టర్లను కూడా సమాజాభివృద్ధి కార్యక్రమాలతో సన్నిహితులుగా జేయు విషయమును గురించి రెవిన్యూ బోర్డుతో సంప్రదింపుల ద్వారా ప్రభుత్వం పరిశీలించింది 15-2-58 గల ప్లానింగ్ శాఖ జి ఒ నెం 189 రు తెలంగాణా ప్రాంతానికి కూడా వర్తింప జేయాలని ప్రభుత్వం నిశ్చయించింది.

మాస్కోలో శరత్ వర్ధంతి

మాస్కో, ఏప్రిల్ 6

శరత్చంద్ర ఛటర్జీ రచనలు సోవియట్ దేశంలో బాగా ప్రచారంలో ఉన్నాయి ఈయన తన రచనలలో తన కాలంనాటి బెంగాలులోనిదైనందిన జీవితాన్ని చిత్రించారు "హిందూ కుటుంబాల"ను గురించీ, భారతీయ స్త్రీల స్థితిని గురించీ, సమాజంలో వెలివేయబడిన వ్యక్తులను గురించీ ఆయన తన నవలలలోనూ, కథానికలలోనూ కండ్లకు కట్టినట్లు హృద్యంగమంగా చిత్రించారు శరత్చంద్రుని రచనలలో గల సామాన్య మానవుని పట్ల గొప్ప ప్రేమనూ, మానవతా దృక్పథాన్నీ సోవియట్ పాఠకులు గుర్తిస్తున్నారు అన్ని రకాలైన చెడు విషయాలకూ, మూఢ నమ్మకాలకు వ్యతిరేకత గూడా ఆయన రచనలలో గోచరిస్తుంది

దురదృష్ట వశాత్తు, సోవియట్ పాఠకులకు ఈ మధ్య మాత్రమే శరత్చంద్రుని రచనలతో పరిచయంకలిగింది ఆతనియొక్క ఉత్తమ రచనలను బెంగాలీ భాషనుండి రష్యన్ భాషలోనికిఅనువదించడానికి ఇప్పుడు విస్తృతంగా కృషి జరుగుతున్నది "శ్రీ కాంత్", "గృహదహన్" అనే నవలలు, "మహేష్" "రాముని బుద్ధిమంతనము", "బిందుగారబ్బాయి", "చీకట్లో వెలుగు" అన్న కథలతో పాటు ఈయన రచనలనేకం అప్పుడే అచ్చవుతున్నాయి

శరత్చంద్రుడుంటే సోవియట్ ప్రజలకు అత్యంతమైన గౌరవం ఉన్నది ప్రాచ్య విద్యాధ్యయన విద్యా సంస్థ యొక్క భారతీయ భాషల శాఖ శరత్చంద్రుని వర్ధంతిని జరుపడానికి ఫిబ్రవరి మాసంలో ఒక సభను జరిపింది ఈ సభలో మాస్కోలోనిభారతీయులు కూడా పాల్గొన్నారు

భారత విద్యాధ్యయన వేత్త ఎగ్నతుక్ దనిల్చుక్ శరత్చంద్రుని రచనలను ప్రశంసిస్తూ ప్రసంగించారు బెంగాలీ రచయిత నాసీ భామిక్ మాట్లాడుతూ, ఆధునిక బెంగాలీ సాహిత్యంపైన శరత్చంద్రుని రచనలు కలుగజేసిన ప్రభావాన్ని గురించి తెలియజేశారు

జస్వంత్ ఉమర్నికర్ హిందీ కవి మధుర మాట్లాడుతూ, మరాఠీ, హిందీ భాషలపై శరత్చంద్రుని రచనలు కలుగజేసిన ప్రభావాన్ని గురించి వివరించారు

ప్రొఫెసర్ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి, తాము శరత్ రచనలను తెలుగు భాషలోకి అనువదించడానికి చేసిన కృషిని గురించి తెలిపారు

తెలుగు కవి శ్రీ గిడుతూరి సూర్యం శరత్చంద్రునిపై తాను వ్రాసిన గేయాన్ని చదివి వినిపించారు

ప్రాచ్య విద్యాధ్యయన విద్యా సంస్థ యొక్క భారతీయ భాషల శాఖ అధిపతి ఇ చెల్వమేవ్, శరత్చంద్రుని రచనలను రష్యన్ భాషలోకి అనువదించడానికి జరుగుతున్న కృషిని గురించి వివరించారు

తాత్కాలికంగా నీటిసప్లయి బంద్

హైదరాబాద్, ఏప్రిల్ 6

రెడ్ హిల్స్ నీలోఫర్ ఆసుపత్రి ముందుభాగంలో నీటిసప్లయి మెయిన్ పంపుల జంక్షన్ పనులు చేయవలసి ఉన్నందున దిగువపేర్కొన్న ప్రదేశాలలో 1958 ఏప్రిల్ 8 వ తేదీ ఉదయము 9 గంటలనుండి 9 వ తేదీ ఉదయము 4 గంటలవరకు నీటి సప్లయి బంద్ చేయబడును

రెడ్ హిల్స్, బజార్ ఘాట్, నాంపల్లి, ఆబిడ్ షాప్, సుల్తాన్ బజార్, రాంకోటి, ఇసామియా బజార్, నింబోలీఅడ్డ, కాచిగూడ, కాచిగూడ రైల్వేస్టేషన్, బర్కత్పుర, చప్పల్ బజార్, అంబర్ పేట, అంబర్ పేట గ్రామం, గన్ ఫౌండ్రీ, ఫతేమైదాన్, స్టాన్ లీ గర్ల్స్ హైస్కూలు, లక్డీకపుల్, మల్లేపల్లి, బైరాం బాద్, షామంజిల్, కాన్సర్-నీలోఫర్ ఆస్పత్రి, బాంపల్లి రైల్వేస్టేషన్, ఆగాపురా, మంగల్ హాట్ చౌహరాహజిన్సీ, ఫీల్ ఖానా, బేగంబజార్ దూల్ పేట, మోజంజాహిమార్కెట్, ఆల్ సెయింట్సు హైస్కూలు, బొగ్గులకుంట, విరల్ వాడి, ఎ సి గార్డ్సు, చింతలబస్తీ, సోమాజిగూడ, సైఫాబాద్ హిల్ పోర్టులు

కొత్త పోస్టు ఇన్టెన్సివ్ బ్లాకులు

హైదరాబాద్, ఏప్రిల్ 6

గుంటూరుజిల్లా ఒంగోలు తాలూకాలోని అమ్మనబ్రోలు కమ్యూనిటీ అభివృద్ధి బ్లాకును మామూలు స్థాయికి తెచ్చి, రెండు పోస్టు ఇన్టెన్సివ్ బ్లాకులు చేయవలసిందని ప్రభుత్వం ఆదేశించింది 1-4-58నుండి ఇవి రెండు అమ్మనబ్రోలు, వల్లూరు బ్లాకులుగా నిర్మించబడుతవి ప్రస్తుతం ఒంగోలు ఫీర్కాలోని ముక్తి నూతలపాడు గ్రామం మద్దిపాడు కమ్యూనిటీ అభివృద్ధి బ్లాకులో వున్నది 1-4-58నుండి యీ గ్రామం వల్లూరు బ్లాకులోనికి మార్పు చేయబడుతుంది

లాయర్లు వృత్తికి కళంకం తేరాదు

గుంటూరు జిల్లా లాయర్ల సభలో ప్రధాన న్యాయమూర్తి ఉద్బోధ

(స్వ వి)

గుంటూరు, ఏప్రిల్ 6

"లాయర్లు తమ వృత్తికి కళంకం తీసికొనిరాని విధంగా వ్యవహరించాలి బార్ లో ఒక్కొక్కరు ఆదర్శ మూర్తిగా ఉండటానికి ప్రయత్నించి, తమ వృత్తికి, సమాజానికి, ఎనలేని సేవలుచేయాలి" అని ఆంధ్రప్రదేశ్ ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి చంద్రారెడ్డి యీనెల 25వతేదీ సాయంకాలం ప్రప్రథమ గుంటూరు జిల్లా లాయర్ల మహాసభను ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు

న్యాయమూర్తులు, లాయర్లు పలువురు ఇతర పెద్దలు మహాసభకు విచ్చేశారు

శ్రీ నడింపల్లి లక్ష్మీనరసింహారావు, బార్ అసోసియేషను అధ్యక్షులు ప్రధాన న్యాయమూర్తికి స్వాగత పత్రం చదివి సమర్పించారు

పిదప ప్రధాన న్యాయమూర్తి ప్రసంగిస్తూ ప్రథమ గుంటూరు జిల్లా లాయర్ల మహాసభను ప్రారంభించటానికి తమకు చాలా సంతోషంగా ఉన్నదనీ, లాయర్లు కేవలం తమ వృత్తికి అంటిపెట్టుకొని ఉండటమేగాక ప్రజాహిత కార్యక్రమాలలో సైతం పాల్గొని, సామాజిక సమస్యలను గూడా పరిష్కరించాలని అన్నారు.

ఈ సమావేశం రాష్ట్రం మొత్తానికి సంబంధించిన లాయర్ల ఫెడరేషనుగా అభివృద్ధి పొందాలని అన్నారు

కేసులను త్వరితంగా పరిష్కరించే విషయం గూర్చి ముచ్చటిస్తూ, అటు బార్ నకు, ఇటు బెంచికి మధ్య సుహృద్భావ పూరితమైన సామరస్యం, సహకారం ఉండాలనీ అపుడు ఆ పనిసులభం కాగల అవకాశం ఉన్నదనీ ప్రధాన న్యాయమూర్తి అన్నారు

నాగరిక సమాజంలో న్యాయవాదులకు ఎప్పుడూ స్థానం ఉండనే ఉన్నదనీ, తమకుగల ఆ స్థానాన్ని పురస్కరించుకొని సామాజిక అభ్యుదయానికి వారు పూనుకోవాలని ఆయన ఉద్ఘాటించారు

అనంతరం ఆయన బార్ అసోసియేషను నూతన భవనాలను తెరిచారు

సభలో అనేక తీర్మానాలు గావించబడినవి

రాష్ట్రంలో కేంద్రంగా ఉన్న గుంటూరులో డివిజను బెంచి ఒకటి ఏర్పాటుచేయాలి అన్న తీర్మానం అన్ని తీర్మానాలలోను ప్రధానమైనది

రాత్రికి విజ్ఞాన వినోద కాలక్షేపాలు జరిగినవి 'మల్లమ్మ ఉసురు' అనే నాటికలో కొంపల్లి నాగేశ్వరరావు (అడ్వకేటు) బాగానటించారు మయసభలో శ్రీ ధూళిపాళ సీతారామశాస్త్రి ఏకపాత్రాభినయం చక్కగా ఉన్నది శ్రీ నడింపల్లి లక్ష్మీనరసింహారావు, శ్రీ ఎస్ సుబ్బయ్య, బార్ అసోసియేషను అధ్యక్ష కార్యదర్శుల కృషివలన ఈ గుంటూరు జిల్లా లాయర్ల మహాసభ దిగ్విజయంగా పరిసమాప్తమయింది

డాక్యుమెంటరీ చిత్రాల నిర్మాణం

అంతర్ మంత్రిత్వశాఖీయ సమావేశం సమాప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

1958-59 సంవత్సరంలో ఫిల్ము శాఖ నిర్మించదగు డాక్యుమెంటరీ చిత్రాలకు విషయ నిర్ణయ కార్యక్రమము పూర్తిఅయింది కేంద్ర సమాచార, రేడియో మంత్రిత్వ శాఖ కార్యాలయంలో నిన్నను జరిగిన అంతర్ మంత్రిత్వ శాఖీయ సమావేశములో యీవిషయమై చర్చలు జరిగాయి ఈ సమావేశానికి కేంద్ర మంత్రిత్వశాఖల ప్రతినిధులూ, భారత వ్యవసాయ పరిశోధనాసంస్థ ప్రతినిధులూ హాజరయ్యారు

భారతభూమి- ప్రజలు ఆహార ధాన్యాల నిలవ, శాస్త్రానంగర్, ఎగుమతులకు ప్రోత్సాహం, కుటుంబ నియంత్రణ కార్యక్రమం, మురికి పేటల నిర్మూలన మొదలైన శీర్షికలతో యీ ఏడాది చిత్రాలను నిర్మించాలని నిర్ణయించబడింది

ఉద్యోగులకు ప్రభుత్వ భీమా పథకం

హైదరాబాద్, ఏప్రిల్ 6

1958 ఫిబ్రవరి నెలలో రాష్ట్రంలో 890 మంది కార్మికులు ఉద్యోగుల ప్రభుత్వం భీమా చట్టం క్రింద రిజిష్టరైనారు అంగవైకల్యం, రుగ్మత, ప్రసూతి ప్రయోజనాల రూపంలో రు 84,840 లు కార్మికులకు చెల్లించబడింది

ఆంధ్రప్రదేశ్లో హైదరాబాదు, విజయవాడ, ఏలూరు, గుంటూరు మంగళగిరి, విశాఖపట్టణం, నెల్లిమర్ల, చిట్టివలస కేంద్రాలలో, 1948 సం పు ఉద్యోగుల ప్రభుత్వ భీమా చట్టంలోని 4 5 అధ్యాయాలు ప్రస్తుతం అమలు పరచబడుతున్నవి

పారిశ్రామిక గృహ నిర్మాణ పథకం

రాష్ట్రాలకు ధన సహాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

పారిశ్రామిక గృహ నిర్మాణ సహాయ పథకం క్రింద కేంద్ర ప్రభుత్వ వర్కు, గృహాలు, సప్లయిలమంత్రిత్వ శాఖ 1958 ఫిబ్రవరిలో 86,64,854 రూపాయలను వివిధ రాష్ట్రాలకు మంజూరుచేసింది పై మొత్తంలో బీహారు ప్రభుత్వానికి 8,57,000 రూపాయలు, సెంబియంలో 66 ఒంటిగదిగల ఇళ్ళ నిర్మాణం నిమిత్తం మద్రాసు ప్రభుత్వానికి 2 84,366 రూపాయలు, పశ్చిమ బెంగాలు ప్రభుత్వానికి 78,31,488 రూపాయలు నాగపూర్ లోని ఎంప్రెస్ మిల్లు ఉద్యోగుల సహకార భవన నిర్మాణ సంఘానికి 1,61,000 రూపాయల ఋణం 80 500 రూపాయల సబ్సిడీ కేటాయించబడ్డాయి

ఇనుము కలియని లోహాల దిగుమతి

క్రయ విక్రయాలపై కంట్రోలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

1955 వ సంవత్సరపు అత్యవసర వస్తువుల శాసనంలోని 3 వ సెక్షను మేరకు ఇనుము కలియని లోహాలైన రాగి, సీసం, తగరం, తుత్తునాగముల క్రయవిక్రయాలను తక్షణమే క్రమబద్ధంచేస్తూ కేంద్ర వాణిజ్య పారిశ్రామిక మంత్రిత్వ శాఖనేడొక పత్రికా ప్రకటన చేసింది దిగుమతి ధరపైన నూటికి 3 1/2 వంతులకు మించకుండా క్రయవిక్రయాల ధర నిర్ణయించబడిందనీ, మొదట్లోఈఉత్తరువు రాగిదిగుమతికివర్తిస్తుందనీ కేంద్రప్రభుత్వము యీఉత్తర్వును యితరవాటికి విస్తరింపచేస్తూ ప్రత్యేక ప్రకటన చేయగలదనీ ఈఉత్తరువు ప్రకారం కంట్రోలరుయిచ్చే లైసెన్సులేకుండా ఇనుము కలియని లోహాలను ఎవరూ పొందడానికి వీలులేదు ఇనుము కలియని లోహాల దిగుమతి వ్యాపారులు 1958 ఏప్రిల్ 3, ఆతర్వాత దిగుమతి చేసిన మొత్తాలను కంట్రోలరుకు తెలియపరచాలి ఇందునిమిత్తం భారత ప్రభుత్వ ముఖ్యపారిశ్రామిక సలహాదారు కంట్రోలరుగా వ్యవహరిస్తారు ఈ ఉత్తరువు భారతప్రభుత్వ అసాధారణ గెజెటులో నేడుప్రకటించబడింది

విశ్వ విద్యాలయాల గ్రాంట్సు కమీషన్

శతాబ్ద్యుత్సవాలు జరుపుకున్న కళాశాలలకు ప్రత్యేక గ్రాంటులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

దేశంలో వంద సంవత్సరాలకు పైబడి సారస్వత సేవచేస్తున్న కళాశాలకు లక్ష రూపాయలకు మించకుండా ప్రత్యేకగ్రాంటు లిచ్చాలన్న ప్రతిపాదనను విశ్వవిద్యాలయాల ఆర్థిక సహాయ సంస్థ ఆమోదించింది ఉన్నత విద్యాభివృద్ధికి గత వందఏళ్ళలోనూ ఆ కళాశాలలు కూర్చిన దోహదానికి పరిగణనగా కొన్ని ప్రత్యేక సదుపాయాలు సమకూర్చుకునేందుకుగాను ఆ యా కళాశాలలకు యీ గ్రాంటు లివ్వబడతాయి

ఈ గ్రాంటుల వల్ల ప్రయోజనం పొందే కళాశాలల పేర్లు క్రింద పొందుపరచబడ్డాయి 1 ఆగ్రా కళాశాల ఆగ్రా, 2 సెయింట్ జాన్స్ కళాశాల ఆగ్రా, 3 బేరియల్లి కళాశాల, బేరియల్లి, 4 విల్సన్ కళాశాల, బొంబాయి, 5 కిష్ణనాథ్ కళాశాల, బరపురం, 6 స్కాటిష్ చర్చి కళాశాల, కలకత్తా, 7 సేరంపూర్ కళాశాల సేరంపూర్, కలకత్తా

బొంబాయిలోని ఎస్ ఎన్ డిటి మహిళా విశ్వ విద్యాలయాన్ని స్థాపించిన డాక్టర్ కార్వే సాగించిన సాంఘిక సేవకు పరిగణనగా ఆ విశ్వ విద్యాలయానికి విశ్వ విద్యాలయాల ఆర్థిక సహాయసంస్థ 5 లక్షలరూపాల ప్రత్యేక గ్రాంటును మంజూరు చేసింది, ఆ విశ్వ విద్యాలయాలఅభివృద్ధిపథకాల నిర్వహణకు యీ మొత్తాన్ని వినియోగించవలసిందనికూడా ఆసంస్థ కోరింది

నిర్వాసుల గృహనిర్మాణ కార్యక్రమం

గు.62 కోట్లవ్యయం,లక్షాతొంభై వేల గృహాల నిర్మాణం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

పశ్చిమ పాకిస్తాన్ నుంచి వచ్చిన నిర్వాసులకు గృహాలనిర్మాణంనిమిత్తం కేంద్రప్రభుత్వం 1957డిసెంబరు ఆఖరువరకూ 62 కోట్ల రూపాయలను వెచ్చించింది శరణార్థి నగరాలలోను, వసతివాడలలోను సుమారు 1,90,000 నివాస గృహాలు నిర్మించబడ్డాయి నిర్వాసులు స్వయంగాను, సహకార సంఘాల ద్వారాను మరొక 35000 గృహాలను నిర్మించుకున్నారు కొత్త గృహనిర్మాణ పథకాలను కేంద్ర పునరావాస కల్పన మంత్రిత్వ శాఖ తలపెట్టలేదు

హైదరాబాదు పిలుపు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ
వైద్య వాచస్పతి
ప్రపంచ ప్రఖ్యాత ఔషధము
"నవరత్న కల్ప"
కనిపెట్టినవారు
హైదరాబాదు నందు
10 వ తేదీన
హా॥ 4-0 గం॥ నుండి 7-30 వరకు.
మరియు
27 వ తేదీన ఉ॥ 9-30 గం॥ నుండి 12-30 వరకు & సా॥4-0గం॥ నుండి 7-30 వరకు
కింగ్ మహల్ హోటల్
కింగ్ కోఠిరోడ్.
(ఫోన్ 5591) నందు
కలిసి సలహా పొందవచ్చును కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేసెదరు
"నవరత్న కల్ప" వాడండి.
రవలు, రత్నములు, ముత్యములు, పగడము, పచ్చ, గోమేధికము, నీలము, నీలమణి వగైరా నవరత్నములతో తయారు చేయబడినది
దీర్ఘవ్యాధుల నిర్మూలనకు
అమోఘమైన మందు
సుస్థిర ఆరోగ్యమును పొందుటకు
ఇది ఒక్కటే దివ్యౌషధము
ఉచిత లిటరేచరుకు వ్రాయండి.
Navaratna Kalpa Pharmacy
Jalandhar City (India)

భారత ప్రభుత్వము

ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ

హైదరాబాదు డిపోవద్ద నున్న సుమారు 42 టన్నుల బియ్యం/ధాన్యం, 3 టన్నుల గోధుమ హైదరాబాదు ఆఫీసులో 22-4-58 వ తేదీ ఉదయం 11 గంటలకు రీజినల్ డైరెక్టరు (ఫుడ్), మద్రాసు వారిచే బహిరంగ వేలం ద్వారా అమ్మబడును సరుకు వివరాలు, వేలం షరతులు ఉచితంగా డెప్యూటీ డైరెక్టర్ (ఫుడ్), గ్రీన్ గేట్స్, సైఫాబాదు, హైదరాబాదు వారినుండి పొందవచ్చును పాట గెలిచిన వారు సుత్తిపడిన వెంటనే సరుకు మొత్తపు పాట విలువలో 10 % ధరావతుగా చెల్లించాలి
DA-546 (1)

రు. 6/- లకు రేడియో పొందండి.

మధురమైన పాటలు, సమాచారములు విద్యుచ్ఛక్తి లేక బ్యాటరీ లేకుండా వినండి మీ వ్యాపారము అభివృద్ధి కొరకు ఈ విధానము ఆరంభమైనది వెంటనే వ్రాయండి స్టాకు బహుకొద్ది
American Trading Agency
(G P H) Bahadurgarh
Near Delhi.

బుధవారము (9-4-1958) సా॥3-0 గం॥ లకు ఒకేపర్యాయము విడుదల.
ఎల్లప్పుడు జ్ఞాపకముంచుకొను తెలుగు చిత్రములలోకెల్ల ఉత్తమమైనది
భక్తి, ముక్తి దాయకమగు ఉత్తమ చిత్రము
బి. ఏ. యస్.
ప్రొడక్షన్స్ వారి
* చెంచులక్ష్మి *

తా॥ నాగేశ్వరరావు- అంజలిదేవి- రంగారావు- ఏ. వి సుబ్బారావు- పుష్పవల్లి- సంధ్య- ఇ వి. సరోజ- గుమ్మడి- రేలంగి
సంగీతము - యస్. రాజేశ్వరరావు.
నిర్మాత దర్శకుడు - బి. ఏ. సుబ్బారావు.
దీపక్ మహల్ హైదరాబాద్,
ప్యారడైజ్ ఎయిర్ కండిషన్, సికింద్రాబాద్.
రాజరాజేశ్వరి- వరంగల్
ఆంధ్రప్రదేశ్ నవయుగ రిలీజ్
[CIMA]

Edited Printed Published by N Narotham Reddy M A
for the Golkonda Publications Ltd at the Golkonda Press Hyderabad.

అమ్మకమునకు

3 హెచ్ పి. ఎలెక్ట్రిక్ మోటారు- గ్రిడ్స్ కాటన్ అండ్ కో మేక్- మరియు ఎం ఎం 1 ట్రిపుల్ పోల్ స్విచ్. (50f ఔన్స్)ఒక రూలింగు మిషను వెల సొంతముగా సంప్రదింపవచ్చును.
మేనేజరు
గోలకొండ పత్రిక.